
కొండ దిగువన పద్మనాభ స్వామి ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


అనంత పద్మనాభుని దీపోత్సవంలో భాగంగా మెట్ల మార్గంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

దేదీప్యమానంగా పద్మనాభుని దీపోత్సవం

- పోటెత్తిన భక్తులు

పద్మనాభం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని దీపోత్సవం బుధవారం సాయంత్రం కన్నులపండువగా జరిగింది. ఏటా కార్తీక బహుళ అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉత్సవానికి ఈ ఏడాది భక్తులు భారీగా తరలివచ్చారు. చలిని కూడా లెక్క చేయకుండా వేకువజామునే పద్మనాభం చేరుకుని మెట్లకు పసుపు, కుంకుమ బొట్లు పెట్టుకుంటూ గిరిని అధిరోహించారు. అక్కడ అనంత పద్మనాభుడిని దర్శించుకున్నారు. అనంతరం కొండ దిగువన కుంతీమాధవస్వామి, నారాయణేశ్వరస్వామి, మత్స్యమూర్తి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ రాలేమని భావించిన కొందరు ఉదయాన్నే మెట్లపై ... మిగతా 8వ పేజీలో

రాంబిల్లిలో రిలయన్స్

సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్‌లు, ప్యాకేజింగ్ డ్రింకింగ్ వాటర్ పరిశ్రమ ఏర్పాటు



- రూ.784 కోట్ల పెట్టుబడి
- 300 మందికి ఉద్యోగాలు
- 30 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం
- ఐదేళ్లలో రూ.330 కోట్ల రాయితీలు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి) అనకాపల్లి జిల్లాలో మరో పెద్ద పారిశ్రామిక సంస్థ పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసింది. దీని ద్వారా 300 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. ముఖేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) సంస్థ మూడేళ్ల క్రితం రిలయన్స్ కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌ను ఏర్పాటుచేసింది. రిటైల్ వెంచర్స్‌లో భాగమైన ఈ కంపెనీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై దృష్టిసారించింది. అనకాపల్లి జిల్లాలో సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్‌లు, ప్యాకేజింగ్ డ్రింకింగ్ వాటర్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించింది. ఈ నెల మొదటి వారంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రమోషన్ కమిటీకి దరఖాస్తు చేయగా, మూడు రోజుల్లోనే దానిని పరిశీలించి పెట్టుబడుల ప్రమోషన్ బోర్డుకు సిఫారసు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రాంబిల్లి మండలంలోని కృష్ణంపాలెంలో 30 ఎకరాలను కేటాయించింది. ఎకరా రూ.40 లక్షలు చొప్పున ఇచ్చింది. ఈ పరిశ్రమపై రూ.784 కోట్లు వెచ్చించనున్నట్టు రిలయన్స్ గ్రూపు వెల్లడించింది. వీరికి రాష్ట్ర ప్రభుత్వం టైలర్ మేడ్ రాయితీలు ప్రకటించింది.


- పెట్టుబడి రాయితీ కింద రూ.25 కోట్లు ఇవ్వనున్నారు.
- రాష్ట్రానికి చెల్లించే జీఎస్టీని 100 శాతం రీఎంబర్స్‌మెంట్ చేసుకోవచ్చు. ఇలా ఐదేళ్ల జీఎస్టీ వెనక్కి వెళ్లిపోతుంది. దీని అంచనా విలువ రూ.249.82 కోట్లు.
- ఉపయోగించుకునే విద్యుత్‌కు యూనిట్‌కు రూపాయి చొప్పున ఐదేళ్ల రాయితీ ఇస్తారు. దీని ద్వారా రూ.27.60 కోట్లు లబ్ధి చేకూరుతుంది.
- ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపు యూనిట్‌కు రూపాయి చొప్పున ప్రకటించారు. ఐదేళ్లకు దీని ద్వారా మరో రూ.27.6 కోట్ల ప్రయోజనం కలుగుతుంది. ఈ రాయితీల ద్వారా సుమారు రూ.330 కోట్లు సంస్థకు వెనక్కి వెళుతుంది. కేటాయించిన భూమిలో ఏమైనా మౌలిక వసతులు కావాలని సంస్థ కోరితే...వాటికి ఎంత ఖర్చు అయితే అంత వారికే చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన విధించారు.

రైతుల ఖాతాల్లో రూ.158.4 కోట్లు జమ

జిల్లాలో 2,42,480 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు

అనకాపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు బుధవారం రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. జిల్లాలో 2,42,480 మంది రైతులకు రూ.158.4 కోట్లు లబ్ధి చేకూరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కడప జిల్లా కమలాపురంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన సభలో నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో స్మార్ట్ టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో పాటు అన్నదాత సుఖీభవ నిధులు కలిపి మొత్తం ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేశారు. జిల్లాలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనకాపల్లి నియోజకవర్గంలో 22,300 మంది రైతులకు రూ.14.6 కోట్లు, చోడవరం నియోజకవర్గ పరిధిలో మండలాల్లో 51,260 మంది రైతులకు రూ.33.5 కోట్లు, మాడుగుల నియోజకవర్గ పరిధిలోని 45,340 మంది రైతులకు రూ.29.7 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 35.040 మంది రైతులకు రూ.23.1 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గంలో 38,300 మంది రైతులకు రూ.25.6 కోట్లు, పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని సబ్బవరం, పరవాడ మండలాల్లో 15,480 మంది రైతులకు రూ.10.1 కోట్లు, ఎలమంచిలి నియోజకవర్గంలో మండలాల్లో 33,760 మంది రైతులకు రూ.21.9 కోట్లు చెక్కులు అందజేశారు.


సబ్బవరంలో జిల్లా రైతాంగానికి అన్నదాత సుఖీభవ నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, జేసీ జాహ్నవి


నాతవరంలో రైతులకు నమూనా చెక్కు అందిస్తున్న స్పీకర్ అయ్యన్న

నాతవరంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు

నర్సీపట్నం నియోజకవర్గం పరిధిలోని నాతవరంలో స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం చెక్కులను ... మిగతా 8వ పేజీలో

శత శాతం ఫలితాలకు పదింతల కృషి

టెన్త్ విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

- ఈ నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేయాలని డీఈవో ఆదేశం
- వచ్చే నెల 6 నుంచి ప్రత్యేక తరగతులు
- చదివిన సబ్జెక్టుపై రోజూ సాయంత్రం పరీక్ష
- ఫిబ్రవరి 9 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు
- మార్చి 2 నుంచి 12 వరకు గ్రాండ్ టెస్ట్


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తురక బడి)లో పదవ తరగతి విద్యార్థులను చదివిస్తున్న దృశ్యం

నర్సీపట్నం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): **పదవ తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడానికి జిల్లా విద్యాశాఖ వంద రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. ఉన్నత పాఠశాలల్లో ఈ నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేయాలని డీఈవో ఆదేశాలు ఇచ్చారు.**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులు 15,252 మంది ఉన్నారు. వీరికి డిసెంబరు 6వ తేదీ నుంచి పాఠ్యాంశాల పునశ్చరణ తరగతులు మొదలవుతాయి. 6వ తేదీ ఉదయం 9.15 గంటల నుంచి 10.40 వరకు తెలుగు, 10.55 నుంచి 12.15 వరకు సోషల్, మధ్యాహ్నం 1.05 నుంచి 2.30 వరకు లెక్కలు, 2.40 నుంచి 4 గంటల వరకు ఫిజిక్స్ పునశ్చరణ తరగతులు నిర్వహిస్తారు. తరువాత అప్పటి వరకు చదివిన పాఠ్యాంశాలపై సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పరీక్ష పెడతారు. పరీక్ష పేపర్లు దిద్ది మార్కుల వివరాలు విద్యార్థులకు తెలియజేస్తారు. 7వ తేదీన కూడా ఉదయం 9.15 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పునశ్చరణ తరతగులు ఉంటాయి. 8వ తేదీ నుంచి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక తరగతులు ఉంటాయి. ఈ విధంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్‌కి సంబంధించిన కాల పట్టిక తయారు చేశారు. లాస్ట్ పీరియడ్‌లో ... మిగతా 8వ పేజీలో

ఏటికొప్పాక హస్తకళా ఖండానికి

జాతీయ పురస్కారం

- 9న ఢిల్లీలో రాష్ట్రపతి నుంచి అందుకోనున్న గొర్సా సంతోశ్


జాతీయ అవార్డు అందుకోనున్న గొర్సా సంతోశ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే సుందరపు

ఎలమంచిలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏటికొప్పాక హస్తకళా ఖండానికి మరోసారి జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. తాను రూపొందించిన బొమ్మల కొలువు కళారూపం జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైందని గ్రామానికి చెందిన గొర్సా సంతోశ్ బుధవారం తెలిపారు. ఈ మేరకు ఎలమంచిలిలోని జడ్పీ అతిథి గృహంలో అతనిని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అభినందించారు. 2023-24 హస్తకళ పురస్కారాల కార్యక్రమం డిసెంబరు 9వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరగనుంది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నట్టు సంతోశ్ తెలిపారు. ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన మరో ... మిగతా 8వ పేజీలో

తమలపాకు రైతు విలవిల

నష్టపరిహారం జాబితాలో కొందరికే చోటు

- అనర్హుల పేర్లు ఉన్నాయని రైతుల ఆరోపణ
- సర్వే చేసి తమకు న్యాయం చేయాలని వేడుకోలు


సత్యవరంలో దెబ్బతిన్న తమలపాకు తోట

పాయకరావుపేట రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు, వీచిన పెనుగాలులకు నష్టపోయిన తమలపాకు రైతుల్లో కొందరికి నష్టపరిహారం జాబితాలో చోటు దక్కలేదన్న విమర్శలున్నాయి. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉద్యానవన శాఖాధికారులు గ్రామాల్లో నేలకొరిగిన తమలపాకు తోటలను సర్వే చేసి 557 మంది రైతులకు చెందిన సుమారు 150 ఎకరాలకు పైగా నష్టం వాటిల్లినట్టు జాబితా తయారు చేశారు. అయితే నిబంధనల ప్రకారం పడిపోయిన తోటలను మాత్రమే నమోదు చేశారు. పడిపోకుండా ఉన్న తమలపాకు తోటలను నమోదు చేయలేదు. ప్రస్తుతం తమలపాకు తోటలు చనిపోతున్నాయి. పడిపోకుండా ఉన్న తోటలు ఇవకతో(నీరు ఎక్కువగా ఇంకడం) చనిపోతాయని అధికారులు, నాయకులకు తెలియజేసినా పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాలకు ఇవక ఎక్కడం వలన ప్రస్తుతం వీస్తున్న చలిగాలులకు తమలపాకు తోటలు చనిపోతున్నాయని, లక్షలాది రూపాయలు నష్టపోయామని, తమకు నష్టపరిహారం అందజేయాలని రైతులు కోరుతున్నారు.

వెయ్యి ఎకరాల్లో సాగు

మండలంలోని సత్యవరం, మాసాహెబ్‌పేట, అరట్లకోట, పెదరాంభద్రపురం, కొత్తూరు, మంగవరం, శ్రీరాంపురం తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాలలో రైతులు తమలపాకు తోటలను సాగు చేస్తున్నారు. ఒక ఎకరం తమలపాకు తోట సాగుకు సుమారు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం ఈ ఏడాది వేసిన మొక్క తోటలు, గతేడాది వేసిన ముదర తోటలు ... మిగతా 8వ పేజీలో

విధుల నుంచి ఇద్దరు వీవోఏల తొలగింపు

- సీసీకి షోకాజ్ నోటీసు
- డ్వాక్రా మహిళల రుణాల సొమ్ము కాజేసినందుకు చర్యలు


మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం రమణికుమారి

మాడుగుల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళల రుణాల సొమ్మును కాజేసిన ఇద్దరు వీవోఏలను విధుల నుంచి తొలగించామని, అలాగే సీసీకి షోకాజ్ నోటీసు జారీ చేశామని వెలుగు ఏపీఎం రమణికుమారి తెలిపారు. బుధవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ మండలంలో అవురివాడ పంచాయతీ ఎ.వీరనారాయణం, తుమ్మవానిపాలెం గ్రామాలకు చెందిన గ్రామాఖ్య సంఘాలకు సంబంధించి ఆ పంచాయతీకి చెందిన రావాడ కొండబాబు, రావాడ దేవుడమ్మ అనే ఇద్దరు వీవోఏలు ఆ పంచాయతీ పరిధిలో డ్వాక్రా మహిళలను నమ్మించి లక్షలాది రూపాయలు కాజేసినట్టు గుర్తించామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ఇద్దరు వీవోఏలను తొలగించడంతో పాటు ఆ సమయంలో పని చేసిన సీసీకి షోకాజ్ నోటీసు ఇచ్చామని చెప్పారు. జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారిణి శచీదేవి ఆదేశాల మేరకు డ్వాక్రా సభ్యుల సొమ్మును కాజేసి పరారైన కొండబాబు, దేవుడమ్మలపై పోలీసు కేసు పెడతామన్నారు.

వసతి లేని గృహం

అధ్వానంగా బీసీ కళాశాల బాలుర హాస్టల్

- 102 మంది విద్యార్థులకు వినియోగంలో ఉన్నవి మూడే మరుగుదొడ్లు
- ట్యాప్‌లు లేక రన్నింగ్ వాటర్ వృథా
- అపరిశుభ్రంగా, తుప్పలతో ఆవరణ
- పనిచేయని బోరు, కరెంటు లేకుంటే విద్యార్థులకు స్నానాలు బంద్
- రాత్రి వేళ అందుబాటులో ఉండని ఇన్‌చార్జి వార్డెన్
- అర్ధరాత్రి దాటినా కొందరు విద్యార్థులు రోడ్లపై సంచారం


ట్యాప్ లేక రన్నింగ్ వాటర్ వృథాగా పోతున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో) కనీసం బోర్డు కూడా లేని బీసీ కళాశాల బాలుర వసతి గృహం

పాయకరావుపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కంపుకొడుతున్న మరుగుదొడ్లు, అపరిశుభ్రంగా స్నానాల గదులు, ట్యాపులు లేక వృథా అవుతున్న నీరు, అధ్వానంగా ఆవరణ.. ఇదీ స్థానిక లింగాలతోటకాలనీలో ఉన్న బీసీ కళాశాల బాలుర వసతి గృహం దుస్థితి. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కాగా ఇన్‌చార్జి వార్డెన్ రాత్రి వేళ ఉండకపోవడంతో కొంత మంది ... మిగతా 8వ పేజీలో

ఫైబర్ తెప్ప బోల్తా పడి మత్స్యకారుడి మృతి

- ముత్యాలమ్మపాలెం తీరంలో ఘటన


సూరాడ ముత్యాలు (ఫైల్ ఫొటో)

పరవాడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ఒక మత్స్యకారుడు ప్రమాదవశాత్తూ ఫైబర్ తెప్ప బోల్తా పడడంతో మృతి చెందాడు. మండలంలోని ముత్యాలమ్మపాలెం వద్ద సముద్రతీరంలో బుధవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన సూరాడ ముత్యాలు (56)తో పాటు చోడపల్లి నూకరాజు, అర్జిల్లి బండియ్య, కొవిరి సత్తెయ్య, తిత్తి రాజయ్య, చింతకాయల పెంటయ్య, తిత్తి కుల్లయ్య బుధవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు ఫైబర్ తెప్పపై ముత్యాలమ్మపాలెం సముద్రతీరంలో చేపల వేటకు బయలుదేరారు. వీరు వెళ్లిన కొద్దిసేపటికే ఒక్కసారిగా భారీ కెరటం రావడంతో ఫైబర్ తెప్ప బోల్తా పడింది. ఈ క్రమంలో అలల ధాటికి సూరాడ ముత్యాలు గల్లంతయ్యాడు. మిగతా మత్స్యకారులు అతని కోసం గాలించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో వారు ఒడ్డుకు చేరుకున్నారు. వీరిలో చింతకాయల పెంటయ్య, అర్జిల్లి బండియ్య, కొవిరి సత్తెయ్యకు స్వల్పగాయాలయ్యాయి. అలాగే ఫైబర్ తెప్ప పూర్తిగా దెబ్బతింది. కాగా మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో సూరాడ ముత్యాలు మృతదేహం ముత్యాలమ్మపాలెం తీరం ఒడ్డుకు ... మిగతా 8వ పేజీలో

'జనవాణి' కి వినతుల వెల్లువ



ఎమ్మెల్యేకు సమస్యలను వివరిస్తున్న మహిళలు

ఎలమంచిలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ అతిథిగృహంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. ఎలమంచిలి నుంచి అచ్యుతాపురం వైపు ప్రయాణించే బస్సులను సోమలింగపాలెం, కొత్తపాలెంల వద్ద ఏర్పాటు చేసిన రిక్వెస్ట్ స్టాప్‌ల వద్ద నిలుపు చేయడంలేదని మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎలమంచిలిలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి సహకరించాలని కాపు సంఘం ప్రతినిధులు కోరారు. మునగపాక మండలం తిమ్మరాజు పేటలోని ప్రైవేటు స్కూలు స్విమ్మింగ్ పూల్‌లో విద్యార్థి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆ చిన్నారి తల్లి దండ్రులు ఎమ్మెల్యేను కలిసి తమ గోడును ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మునిసిపాలిటీ నుంచి సుమారు 200 వినతి పత్రాలు స్వీకరించారు. ఈ అర్జీలను అధికారులు సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు బొద్దపు శ్రీను, కర్రి రూస్సీ, పూటకూటి రమేశ్, కొరారు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'పల్లా'ను కలిసిన పీఏసీఎస్ చైర్‌పర్సన్



ఎమ్మెల్యేకు సమస్యలను వివరిస్తున్న మహిళలు

రాంబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రాంబిల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా నియమితులైన మండలంలోని జడ్ చింతువా పంచాయతీ లోవపాలెంన కు చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ ఎరిపిల్లి చిట్టిబాబు బుధవారం గాజువాకలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు పలువురు నేతలతో కలిసి పల్లాను సత్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకోసం కష్టించి పనిచేసే నాయకులకు గుర్తింపు ఉంటుందన్నారు. మత్స్యకార నాయకుడైన చిట్టిబాబును పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా ప్రభుత్వం నియమించడం అభినందనీయమన్నారు. రైతులకు అన్నివిధాల అండగా నిలుస్తూ ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చెల్లూరి ఆనంద్, నేతలు ప్రసాద్, వెంటకరావు,బుజ్జి, అప్పలరాజు, కోదండరావు, జగ్గారావు, నూకన్న, సహదేముడు తదితరులు పాల్గొన్నారు..

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని అచ్యుత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ పావని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయంలో బుధవారం జరిగిన మహిళాదినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా బాలికలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ ఎల్‌వీ రమణ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన వ్యక్తిత్వ వికాసం



వ్రత పూజలో సాయిభక్తులు

మునగపాక, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంచి వ్యక్తిత్వానికి ఆధ్యాత్మిక చింతన దోహదం అవుతుందని సత్యసాయి అనకాపల్లి జిల్లా విద్యావిభాగం కో-ఆర్డినేటర్ బీవీపీ మహేశ్వరి పేర్కొన్నారు. మండలంలో తిమ్మరాజు పేటలోని మందిరంలో బుధవారం సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా వ్రతాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మందిరం నిర్వాహకులు సరిసా శివ గణేష్, శరగడం వెంకటరమణ తదితరుల పర్యవేక్షణలో పూజలు జరిగాయి.

ముఠా కార్మికుల విరాళం

అచ్యుతాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సెజ్ కర్మాగారాల్లో పనిచేస్తున్న దిబ్బపాలెంకి చెందిన ముఠాకార్మికులు సీఐటీయూ అఖిల భారత మహాసభలకు రూ.10 వేల విరాళాన్ని బుధ వారం జిల్లా అధ్యక్షులు వీవీ శ్రీనివాసరావు, కార్యదర్శి రొంగలి రాముకి అందజేశారు. ఈకార్యక్రమంలో ముఠా నాయకులు ఆర్ సత్తిబాబు, నానాజీ, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

రాంబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని వైస్ ఎంపీపీ కె.లక్ష్మి అన్నారు. జాతీయ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా దిమిలి శాఖాగ్రంథాలయంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమంను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. హైస్కూల్లో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వి.అమ్మాజీ, లైబ్రేరియన్ శకుంతల, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రత-పర్యావరణంపై సర్పంచులకు శిక్షణ

నక్కపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పరిశుభ్రత-పర్యావరణంపై బుధవారం పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు బుధవారం ఒక్క రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, తడి, పొడి చెత్త సేకరణ, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడం, ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో ఎంపీడీవో బి.చైతన్య, ఏవో డి.సీతారామరాజు అవగాహన కల్పించారు. ట్రైనీలు నరసింహరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

ఎస్.రాయవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తు నాశనమవుతుందని నక్కపల్లి రూరల్ సీఐ ఎల్.రామకృష్ణ చెప్పారు. మండలంలోని కొరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కప్పల ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులంతా చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విభీషణరావు జిల్లా లీగల్ సలహాదారు వెంకటలక్ష్మి ఉపాధ్యాయులు నానాజీ, సత్యనారాయణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో హామీలన్నీ అమలు

- అన్నదాత సుఖీభవ నిధుల జమలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



చెక్కుని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ కుమార్

అచ్యుతాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తమ ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ అన్నారు. బుదవారం ఎర్రవరంలో జరిగిన పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ నగదు పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్ 21వ విడత సొమ్ము రెండు వేలు, అన్నదాత సుఖీభవ రెండో విడత రూ. 5వేలు చొప్పున రాష్ట్రప్రభుత్వం రైతు ఖాతాలకు జమచేసిందన్నారు. దీంతో ఒకే రోజు ఒక్కొకుటుంబానికి రూ. 7వేలు లబ్ధిదారులకు చేకూరుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఎలమంచిలి నియోజక వర్గంలో 58,619 రైతులకు రూ. 21.9 కోట్లు రైతుల ఖాతాలకు జమ అవుతున్నాయన్నారు. సూపర్ సిక్స్‌ని విజయవంతంగా అమలు చేసినట్టు చెప్పారు. కొన్నిచోట్ల సాంకేతిక లోపాలుంటే దృష్టికి వచ్చిన వెంటనే అధికారులకు చెప్పి సరిదిద్దుతున్నామన్నారు. వీటిని పట్టుకొని ప్రతి పక్షం విమర్శలు చేస్తోందన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అన్నిటికీ సమాధానం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాజాన సన్యాసినాయుడు, పీలా తులసీరామ్, జనపరెడ్డి శ్రీనివాసరావు, దేశంశెట్టి వెంకట రమణ, గొంతిన భక్తసాయిరాం, అగ్గాల హనుమంతరావు, పిన్నమరాజు వాసు, శరగడం వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



.మునగపాకలో అన్నదాత సుఖీభవ పథకం వీక్షించిన రైతులు, నాయకులు

చిత్తశుద్ధితో హామీల అమలు

మునగపాక: హామీలను కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని స్థానిక పీఏసీఎస్ చైర్‌పర్సన్ విల్లూరి నూక నరసింగరావు పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో బుధవారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రైతులో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశరాం మాట్లాడు తూ వైసీపీ నేతలు అన్నదాత సుఖీభవ పథకంపై తప్పుడు ప్రకటనలు చేశారన్నారు. ఏఈవో పద్మినిదేవి మాట్లాడుతూ మునగపాకలో 1325 మంది రైతులకు ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దాడి శివ, బీలా లక్ష్మణరావు, పెం ట కోట శ్రీరామ్మూర్తి, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయకుమార్‌పై ఆరోపణలు తగవు

టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్



మాట్లాడుతున్న ప్రసాద్, నిర్వాసిత నాయకులు

రాంబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణంపాలెం ఎస్ఈజడ్ నిర్వాసితుల సంక్షేమానికి పాటుపడుతున్న స్థానిక ఎమ్మెల్యే సుందరాపు విజయకుమార్‌పై రాజకీయ కక్షతో ఆరోపణలు చేయడం వైసీపీ నాయకులకు తగదని కృష్ణంపాలెం మాజీ సర్పంచ్, టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కశిరెడ్డి ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కృష్ణంపాలెంలో నిర్వాసితులతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నిర్వాసితులైన వారికి ఎటువంటి న్యాయం చేయకుండా నేడు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వైసీపీ నాయకులు మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. అప్పటి ప్రభుత్వం 2006లో ఎస్ఈజడ్‌కు కృష్ణపాలెంలో రైతుల భూములను తీసుకుందని, 2008లో రైతులకు నష్టపరిహారం అందజేసిందన్నారు. నాటి నుంచి పునరావాసం కల్పించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం ఎస్ఇజడ్ కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరుకు చర్యలు చేపట్టారన్నారు. వైసీపీ నాయకులు నిర్వాసితులను తప్పుతోవ పట్టించి, లేనిపోని ఆశలు కల్పించి అక్కడ స్థలాలు తీసుకోకుండా మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. వారి మాయమాటలు విని మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసిత నేతలు బైలపూడి సన్యాసిరావు, గొర్లె రమణ, లాలం సంతోష్, లాలం నర్శింగరావు తదితరులు పాల్గొన్నారు.

వాడనర్సాపురంలో పారిశుధ్య లోపం

- అస్తవ్యస్తంగా డ్రైనేజీలు పట్టించుకోని అధికారులు...
- కాలువలు శుభ్రం చేయాలని గ్రామస్థులు వేడుకోలు



చెత్తతో నిండిన ప్రధాన కాలువ

రాంబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడనర్సాపురంలో పారిశుధ్యం లోపంతో జనాలు అవస్థలు ఎదుర్కొంటున్నా రు. సుమారు 5వేలకు పైగా జనాభా కలిగి ఉన్న ఈ గ్రామంలో ఏళ్ల తరబడి ఈ సమస్య వెంటాడుతోంది. పాలకులు, అధికారులు కనీసం పట్టించుకోవడలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రోడ్డును ఆనుకొని ఉన్న ప్రధాన కాలువ మరింత అధ్వానంగా ఉంది. గ్రామంలోని పూర్తిస్థాయిలో డ్రైనేజీలు లేక ఇళ్లలోని వాడుకనీటిని ఈ కాలువల్లోకి వదిలేస్తున్నారు. గ్రామాన్ని ఆనుకొని ఉన్న పైడమ్మ చెరువులోని మురుగునీరు కాలువ ద్వారా శారదా నదిలో చేరుతుంది. ఈ కాలువలో చెత్త పేరుకుపోవడంతోపాటు, కాలువ పూడికపోవడంతో పరిసరాలు దుర్గంధంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని స్థానికులు చెపుతున్నారు. దీనికి తోడు దోమలు తీవ్రత పెరిగిపోవడంతో ఆనారోగ్యాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో ఎన్ఏటీబీ ఏర్పాటు కావడంతో గ్రామంలో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన కుటుంబాలు, యువకులు అద్దె ఇళ్లలో నివాసముంటున్నారు. సదరు వ్యక్తులు తమ ఇళ్లలోని చెత్తను గ్రామంలోని ప్రధాన కాలువలో పడేస్తుండటంతో చెత్తనిల్వలు పేరుకుపోతున్నాయి. కంపుకొడుతున్న కాలువలో పంచాయతీ సిబ్బంది కనీసం బ్లీచింగ్ కూడా చల్లడంలేదని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేయించి దుర్వాశన వెదజల్లకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ

రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సాయం



అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ చెక్కును పంపిణీ చేస్తున్న నాయకులు

పాయకరావుపేట/రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పాయకరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ అన్నారు. మండలంలోని పీఎల్.పురం వ్యవసాయ ఆర్కెట్ యార్డు ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలో 39,300 మంది రైతులకు మంజూరైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత సాయం రూ.25.6 కోట్లను నమోనా చెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందజేయడంతో పాటు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలు అమలుచేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఉమాప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, టీడీపీ మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, శ్రీరాంపురం పీఏసీఎస్ చైర్‌పర్సన్ చిక్కాల శ్రీనుతోపాటు కూటమి నాయకులు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీవిశ్వనాథం, పల్లా విలియంకేరి, గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, ఏఓలు ఆదినారాయణ, సౌజన్య, సరోజినీ, నాలుగు మండలాల ఏఈఓలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నక్కపల్లి మండలంలో..

నక్కపల్లి: మండలంలోని 11,800 మంది రైతులకు రెండవ విడత అన్నదాత సుఖీభవ, 21వ పీఎం కిసాన్ పథకం ద్వారా మొత్తం రూ.7.5 కోట్ల చెక్కును బుధవారం పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ దేవర సత్యనారాయణ, టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, టీడీపీ నక్కపల్లి, ఎస్.రాయవరం మండల శాఖల అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అబద్ధం, అప్పలరాజు, పెదపూడి శంకరరావు, బోదిగల్లం సర్పంచ్ మున్నీషా బేగం, ఏవో ఉమాప్రసాద్ చెక్కుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు.

హిందూ ధర్మంలో దీక్షాపరుల పాత్ర కీలకం

- టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశ్

నక్కపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మ పరిరక్షణ ప్రచారంలో దీక్షాపరుల పాత్ర ఎంతో కీలకమని టీడీపీ నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ చెప్పారు. స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో పలువురు దీక్షాపరులకు వెంకటేశ్, హేమ దంపతులు, దాట్ల జగన్నాథం దంపతులు బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ పల్లెలు, పట్టణాల్లో ఇంటింటా ఆధ్యాత్మిక శోభ తీసుకురావడంలో అయ్యప్ప, భవానీ, శివయ్య, గోవింద, హనుమాన్, కనకమహాలక్ష్మి, నృసింహస్వామి దీక్షాపరులను ప్రధాన భూమిక పోషిస్తున్నారని చెప్పారు. వారిని ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆచంట రామకృష్ణ మాట్లాడుతూ దీక్షల వెనుక ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగివున్నాయన్నారు. దీక్షలు చేయడం వల్ల తమో, రజో గుణాల నుంచి బయటపడి సత్వగుణం పొందే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ దంపతులను శ్రీపాదప్రణవ్, డీవీ రామారావు తదితరులు సత్కరించారు.



వెంకటేశ్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

పేదల సొంతింటి కల సాకారానికి కృషి

- గృహ నిర్మాణ శాఖ ఏఈ వరప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ వరప్రసాద్

కోటవురట్ల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారమే ప్రభుత్వం లక్ష్యమని గృహ నిర్మాణ శాఖ ఏఈ వరప్రసాద్ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులతో హౌసింగ్ నిర్మాణాలు, అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలనేదే ప్రభుత్వం లక్ష్యంగా ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతయంగా పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పక్కా గృహాలు నిర్మాణ లబ్దిదారులకు పనిదినాలు కల్పించడంలో కోటవురట్ల మండలం జిల్లాలో వెనుకబడి ఉందని అసంతృప్తి వ్యక్తంచేశారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి సచివాలయ ఇంజనీర్లు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.

నేడు, రేపు 'సాగర్ కవచ్'

అచ్యుతాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మెరైన్, నేవీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు గురు, శుక్రవారాల్లో సాగర్ కవచ్ కార్యక్రమాన్ని అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలోని తీరప్రాంతాల్లో నిర్వహించనున్నారు. . సాగర మార్గం ద్వారా ఉగ్రవాదులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వాళ్లు రాకను గుర్తించి ఎలా పట్టుకోవాలనే దానిపై రెండు రోజులు ఎక్సర్‌సైజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పూడిమడక తీరంలో భారీగా పోలీసులు మోహరించారు. అలాగే, పూడిమడక తీరంలో నుంచి అచ్యుతాపురంవైపు వెళ్లే దారులన్నిటిలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తారు. మెరైన్‌సీఐ సింహాద్రి నాయుడు, అచ్యుతాపురం సీఐ ఆర్‌వీఎస్ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యలో ఈకార్యక్రమం జరుగుతుంది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్యుతాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నందున గురువారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఈఈ ఎస్ రాజశేఖర్, అచ్యుతాపురం ఏఈ శ్రీనివాస రావు తెలిపారు. వెదురువాడ, గొర్లె ధర్మవరం, మెట్ట ధర్మవరం, లంక ధర్మవరం, మార్టూరు రోడ్డు, సాయిప్రియ లేఅవుట్, జగనన్న కాలనీ, ఆర్‌ఆర్ కాలనీ, పైడిమాంబ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, వెంకటాపురం జంక్షన్, దిబ్బపాలెం, మోసయ్యపేట, చోడపల్లి, రామన్నపాలెం, కొత్తూరు మోసయ్యపేట, భోగాపురం రోడ్, ఎన్‌టీబీఎల్ కాలనీ, అచ్యుతాపురం వినియోగదారులు సహకరించాలని కోరారు.

చూచుకొండ సబ్‌స్టేషన్ పరిధి రేపు

మునగపాక: మండలంలో చూచుకొండ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ తెలిపారు. చూచుకొండ, గణపర్తి, పల్లపు ఆనందపురం, కుమారపురం, రామగిరి, నరేంద్రపురంలకు వినియోగదారులు గుర్తించాలని చెప్పారు.

'రైతులకు అండగా ప్రభుత్వం'

రాంబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి రైతులకు అండగా నిలిచిందని టీడీపీ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి లాలం తాతబాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎరిపిల్లి చిట్టిబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడదల చేయడంతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హమీలన్నిటిని చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. దీనిలో భాగంగా అన్నదాత సుఖీభవరెండో విడత రైతుల ఖాతాల్లోకి రూ.7వేలు జమ చేయడంతో రైతన్నలు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. అన్నదాతల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల తెలుగుయువత అధ్యక్షుడు ఎరిపిల్లి అజయ్, న్యాయవాది రవిరాజు, కొత్తపట్నం మాజీ సర్పంచ్ చెల్లూరి నూకన్న, ఏఎంసీ డైరక్టర్ గోవింద్ నాయకులు చెల్లూరి ఆనంద్, నేతలు పి.సహదేముడు, జగ్గారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ: ఇద్దరికి తీవ్రగాయాలు



సంఘటనా స్థలంలో గాయాలతో యువకులు

ఎలమంచిలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగుపాలెం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుర్తు తెలియని లారీ, బైక్ ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. తుని నుంచి అనకాపల్లి వైపు వీరు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బైక్ ఉన్న ఈ ఇద్దరు యువకులు సంఘటనా స్థలంలో తీవ్ర గాయాలతో ఉండడంతో స్థానిక పెట్రోలింగ్ పోలీసులు వెంటనే వారిని హైవే అంబులెన్స్‌లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ఈ యువకుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలం వద్ద బైక్ మాత్రమేఉందని, ఢీకొన్న వాహనం అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే హైవేపై ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఘటనా స్థలాన్ని రూరల్ ఎస్ఐ ఉపేంద్ర చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

సత్యసాయి శత జయంతి వేడుకలు

పాయకరావుపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి శత జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మండలి మహిళా సభ్యులు సత్యసాయి జయంతి కేక్‌ను కట్‌చేసి అందరికీ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుమారు 50 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ రమేష్‌బాబు, యజ్ఞవల్క్యశర్మ, లక్ష్మీపతిరాజు, జగన్నాథరాజు, సాయి సరోజ, సాయికుమారి, దివ్య, రాధ, ఈశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు గొడిచెర్ల విద్యార్థులు

నక్కపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు గొడిచెర్ల హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం సత్యకుమార్ తెలిపారు. కావ్య, దివ్యశ్రీ, అభినందిని, దివ్య సంపూర్ణ, జ్యోషిక, సత్యవాణి ఈ పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు. అన్నమయ్య జిల్లా కనిగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. ఈ మేరకు బాలికలను ఉపాధ్యాయులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఈవీఎం గోదాం వద్ద నిరంతరం అప్రమత్తం

▸▸ అధికారులు, సిబ్బందికి డీఆర్వో సత్యనారాయణరావు సూచన

▸▸ ఆర్డీవో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ



ఈవీఎం గోదాం తనిఖీ చేస్తున్న డీఆర్వో సత్యనారాయణరావు, తదితరులు

అనకాపల్లి రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) గోదాం వద్ద సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు సిబ్బందిని ఆదేశించారు. మాసాంతపు తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న ఈవీఎం గోదామును ఆర్డీవో షేక్ ఆయిషా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. గోదాం వద్ద పరిస్థితులు, సీసీ కెమెరాల పనితీరు, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ, ఇతర అంశాలపై రాజకీయ పార్టీల నేతలతో డీఆర్వో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా భద్రతపరిచిన ఈవీఎంల స్థితిగతులను ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్వీఎస్ వాసునాయుడు, అగ్నిమాపక శాఖ అనకాపల్లి ఫైర్ ఆఫీసర్ పి.వెంకటరమణ, టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ, బీఎస్పీల ప్రతినిధులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కోన ఉమామహేశ్వరరావు, పి.రమణ, కె.హరినాథబాబు, జి.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలపై ప్రజా సంఘాల నిరసన



జడ్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

అనకాపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ తాగునీటిని గంట సేపు సరఫరా చేస్తున్నారని దీనిని రెండు గంటలకు పెంచాలని, పలుచోట్ల జీవీఎంసీ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని కాపాడాలని, జాతీయ రహదారిలోని నూకాంబిక ఆలయ ముఖద్వారం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు వరకు 60 అడుగుల రోడ్డుకు మోక్షం కల్పించాలని నినాదాలు చేశారు. అలాగే, లక్ష్మీదేవిపేట రైల్వే బ్రిడ్జి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, జీవీఎంసీ జోనల్ కార్యాలయ ఆవరణలో ఉన్న కంపోస్టు యార్డును తక్షణమే తరలించాలని, కుక్కలు, దోమల బెడదను నివారించాలని, రోడ్లను మెరుగుపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు విల్లూరి పైడారావు, బొడ్డేడ అప్పారావు, చిన్నియాదవ్, బండి అప్పారావు, కొల్లి చినఅప్పారావు, బొడ్డు సోమరాజు, బొబ్బిలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయం సైకిల్ యాత్రకు డీఎస్పీ స్వాగతం



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ విష్ణుస్వరూప్, తదితరులు

లంకెలపాలెం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : డ్రగ్స్ నియంత్రణలో భాగంగా పోలీస్ శాఖ చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర బుధవారం ఉదయం లంకెలపాలెం కూడలికి చేరుకుంది. పరవాడ డీఎస్పీ వి.విష్ణుస్వరూప్ సదరు బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు గొన్నా విద్యా సంస్థలు, ఐటిక్ ఐటీఐ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల అనర్థాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వలన జీవితాలు నాశనం అవుతాయని, వీటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సైకిల్ యాత్రలో డీఎస్పీతో పాటు సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో కవి సమ్మేళనం



గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శిని సత్కరించిన కవులు

అనకాపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఇక్కడి శాఖా గ్రంథాలయంలో బుధవారం సాహితీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రముఖ కథా రచయిత గౌంతిన రంగబాబు మాట్లాడుతూ విద్యార్థులు, సాహితీవేత్తలు గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా గ్రంథాలయ ఉద్యమం సాగిందన్నారు. గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు వారోత్సవాల నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శారదా గ్రంథాలయం అధ్యక్షుడు కోరుకొండ బుచ్చిరాజు, ప్రోగ్రాం కన్వీనర్ బల్లా నాగభూషణం, పి.అమరజ్యోతి, ఇ.చక్రపాణి, మాధవీసనారా, కోరాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర, మహాశివుని విగ్రహాల ప్రతిష్ఠ



వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠలో అదీప్‌రాజ్ తదితరులు

సబ్బవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అంతకాపల్లి సమీపంలో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో బుధవారం వేంకటేశ్వరస్వామి, మహాశివుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. తొలుత అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా వైసీపీ ఇన్‌చార్జి శోభాహైమావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైసీపీ నేతలు బోకం రామునాయుడు, పైల శ్రీనివాసరావు, కొటాన రాము, ఎస్.నారాయణమూర్తి, సురేష్‌రాజ్, బండారు శ్రీను, పార్టీ చోడవరం ఇన్‌చార్జి దిలీప్, కర్రి బాబు, గవర రాజబాబు, బోను గంగునాయుడు, ఐడి బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతే రాజు కావాలి

▸▸ ఇదే కూటమి ప్రభుత్వ ధ్యేయం ▸▸ 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' రెండో విడత మంజూరైన నిధుల పంపిణీ ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లిలో రైతులకు నమూనా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కొణతాల, చిత్రంలో పీలా గోవింద

కొత్తూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రైతులకు కూటమి ప్రభుత్వం అన్నింటా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత మంజూరైన నిధుల పంపిణీ కార్యక్రమాన్ని అనకాపల్లి గుండాల కూడలి వద్ద ఉన్న శంకరన్ హాలులో వ్యవసాయ శాఖ బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రైతే రాజు కావాలని ఆకాంక్షించారు. ఇదే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ప్రభుత్వం అండగా నిలబడుతోందన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుదారు కుటుంబానికి అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14వేలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6వేలు కలిపి ఏడాదికి రూ.20 వేలు చొప్పున ఆర్థికసహాయం అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.3,135,01కోట్లు జమ చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద అనకాపల్లి జిల్లాలో 2,42,480 మంది లబ్ధిదారులు ఉండగా వారికి రూ.242,48కోట్లు, అనకాపల్లి నియోజకవర్గంలో 22,300 మందికి రూ.14,56 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం పలువురు అన్నదాతలకు నమూనా చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్‌మెంట్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఆర్డీవో ఆయుషా, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చికూర రాము, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరు

అనకాపల్లి మండల కార్యవర్గం ఎన్నికల్లో ఫెడరేషన్ ప్రతినిధులు



అధ్యక్ష, కార్యదర్శులు బాబూరావు, జగ్గుబాబు

కొత్తూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ అనకాపల్లి మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మామిడి బాబూరావు, సూర్రెడ్డి జగ్గుబాబు బుధవారం నియామకమయ్యారు. ఇక్కడి సీఐటీయూ కార్యాలయంలో ఫెడరేషన్ మండల శాఖ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ముందుగా ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాత్సవాయి శ్రీలక్ష్మి, గొంది చిన్నబ్బాయి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతరం పోరాటాలు చేస్తున్నట్టు చెప్పారు. పీఆర్సీ వేయించడానికి ప్రస్తుతం పోరాటం చేయవలసి వస్తుందని, ఇటువంటి పరిస్థితి గత యాభై ఏళ్లలో ఎప్పుడూ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం బకాయిలను దఫదఫాలుగా క్లియర్ చేస్తున్నటికీ ఇంకా వేల కోట్లు బకాయిలు ఉపాధ్యాయులకు రావాలసినవి పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. బోధనేతర పనులు ఉపాధ్యాయులకు దూరం చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని మండల కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎట్టకేలకు అన్నమయ్య పార్కులో అభివృద్ధి పనులు



పార్కులో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలు

కొత్తూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి పట్టణాన్ని ఆనుకొని శారదా నది ఒడ్డున ఉన్న అన్న మయ్య పార్కు అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంగణమంతా తుప్పలతో నిండిపోయింది. దీంతో పార్కుకు వెళ్లే రహదారి అంతా అధ్వానంగా మారిపోయింది. అధికారులు అప్పుడప్పుడు కంటి తుడుపు చర్యలా తుప్పలు తొలగించి చేతులు దులుపుకునేవారు. ఈ సమస్య ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి వెళ్ల డంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఉద్యానవన ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టారు. ఇందుకోసం మంజూరు చేసిన రూ. మూడు లక్షలతో ఈ పనులకు సిబ్బంది శ్రీకారం చుట్టారు. ఉద్యానవనంలో పిచ్చిమొక్కలు తొలగించారు. కొలతలు తీసుకొని ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటడానికి వీలుగా చర్యలు చేపడుతున్నారు. ఉపాధి పనుల ఈసీ పరమేష్, ఎఫ్ఏలు మణి, రూప, టీఏ కుమారి తదితరుల పర్యవేక్షణలో పనులు చేపడుతున్నారు. పది రోజుల్లో పార్కును అభివృద్ధి చేసి, మొక్కలు నాటి అందుబాటులోకి తీసుకువస్తామని వారు చెప్పారు.

నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే పంచకర్ల పర్యటన

పరవాడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు 'మన పల్లెకు-మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు కలపాక, భరణికం, తానాం గ్రామాల్లో పర్యటించనున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కార్యక్రమం చేపడుతున్నట్టు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసకాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలంతా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో మాస శివరాత్రి పూజలు

▸▸ భోగలింగేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు



భోగలింగేశ్వర ఆలయంలో పూజలకు హాజరైన భక్తులు



మహా కాళేశ్వరస్వామి అలంకరణలో పరమశివుడు

అనకాపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గవరపాలెం కోట మీద గల భోగలింగేశ్వరస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం రాత్రి పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు చంద్రమౌళి, సత్యనారాయణశర్మ, శ్రీనివాసశర్మ, పల్లందాసు శర్మలు గోపూజ మహన్యాస రుద్రాభిషేకం, లక్ష బిళ్వార్చన, లక్ష కుంకుమార్చన, శాంతి కల్యాణం, రుద్రహోమం, సహస్ర లింగార్చన వంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేట్టారు. మహకాళేశ్వరస్వామి అలంకరణలో స్వామిని తీర్చిదిద్దడంతో పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, ధర్మకర్తలు ఎలమంచిలి బంగార్రాజు, మళ్ల సూరిబాబు, మద్దాల నారాయణరావు, పెంటకోట గణేష్, కె.హరి, దూలం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

▸▸ ఆటో డ్రైవర్ల సమావేశంలో ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ వెంకటనారాయణ

అనకాపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మోటార్ వాహన చట్టం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ స్పష్టం చేశారు. స్థానిక శాంతిపార్కు వద్ద బుధవారం ఆటో కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలా నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి వాహనాల్లో తీసుకువెళితే జరిమానాలు తప్పవన్నారు. అతి వేగం ప్రమాదకరమని, నిబంధనల మేరకు వాహనాలు నడపాలని సూచించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ డ్రైవింగ్ అతి ప్రమాదకరమన్నారు. డ్రగ్స్, గంజాయి రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ శేషగిరిరావు, కశింకోట, బయ్యవరం, తాళ్లపాలెం, కన్నూరుపాలెం, మునగపాక, అచ్యుతాపురం ఆటో స్టాండ్‌లకు సంబంధించిన డ్రైవర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలు



బహుమతులు అందుకున్న వారితో సింహాద్రి ఈడీ సమీర్‌శర్మ, తదితరులు

పరవాడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో స్థానిక దీపాంజలినగర్ టౌన్‌షిప్ సంయుక్త హాల్లో బుధవారంరాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) ఆధ్వర్యంలో 'ఒకే గ్రహం, ఒకే అవకాశం - శక్తిని ఆదా చేయండి.... శక్తి పరిరక్షణ, నా బాధ్యత, మన భవిష్యత్తు' అనే అంశాలపై నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు వంద మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఐదు, ఆరు, ఏడు తరగతులకు చెందిన విద్యార్థులను ఎ-గ్రూప్‌గా, ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన విద్యార్థులను బి-గ్రూప్‌గా విభజించి పోటీలు నిర్వహించారు. ఆంధ్రా యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి చెందిన నిపుణులు పర్యవేక్షణలో ఒక్కో గ్రూప్ నుంచి ముగ్గురు చొప్పున విజేతలను ఎంపిక చేశారు. అలాగే ఒక్కో గ్రూప్ నుంచి పది మందికి కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ. 30 వేలు, తృతీయ బహుమతి రూ. 20వేలు, కన్సొలేషన్ బహుమతి రూ. 7,500లు చొప్పున ప్రకటించారు.

పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకకు దోహదం : ఈడీ సమీర్‌శర్మ

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ చిత్రలేఖనం పోటీలు ఎంతగానో దోహదపడతాయని సింహాద్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) సమీర్‌శర్మ అన్నారు. రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక సంయుక్త హాల్లో ఏర్పాటు చేసిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుతో పాటు చిత్రలేఖనంపై కూడా మక్కువ పెంచుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలను సింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా ప్రతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి వివిధ విభాగాల జీఎంలు, ఏజీఎంలు, సీఎస్ఆర్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సోమలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి : పంచకర్ల



ఆలయ కమిటీని అభినందిస్తున్న ఎమ్మెల్యే

సబ్బవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగాలతిరుడు స్వయంభూ సోమలింగేశ్వ స్వామి ఆలయం అభివృద్ధి కృషి చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సూచించారు. నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రామవెంకట సత్యనారాయణ, పైడివాడ పార్వతి, వెంకట పాపాయమ్మ, ఇరోతి భవానీ, నారాయణమ్మ, జ్యోతిల సీతారామమూర్తి, ఆర్.శ్రీనివాసరావు, ఎం సన్యాసినాయుడును ఎమ్మెల్యే బుధవారం లింగాలతిరుగుడులో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఆయనను స్థానిక నేతలు సత్కరించారు. సర్పంచ్ దాడి లావణ్య, కూటమి నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, ఇం దలి రమణ, దొడ్డి సూర్యప్రకాశరావు, దాడి కన్నం నాయుడు, కొటాన అప్పారావు, ఆడారి నాగరాజు, శరగడం రాము, బీఏ రావు, రోమాల చంద్రశేఖర్, ఎం. మహాలక్ష్మీనాయుడు, శేఖర్, బంతికోళ్ల పద్మ, బోకం స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు



అనకాపల్లిలో ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళి

అనకాపల్లి టౌన్/పరవాడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని బుధవారం అనకాపల్లి నరసింగరావుపేటలో, పరవాడ శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలపురెడ్డి కోటేశ్వరరావు, కాళ్ల సత్యనారాయణ, కోట్ని మాణిక్యం, తుట్టా రమణ, సేనాపతి రాజు, కత్తెర శ్రీధర్, పరవాడలో గ్రంథాలయాధికారి కె.వి.లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు దుస్తులను అందజేస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్

లంకెలపాలె, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి సచివాలయం వద్ద జీవీఎంసీ నిధులతో పారిశుధ్య కార్మికులకు దుస్తులను సమకూర్చారు. వీటిని వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా మరింత చిత్తశుద్ధితో పనిచేసి అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

అనకాపల్లి టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఇక్కడ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్యాలయంలో యూనియన్ ప్రతినిధులు, వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. మాజీ కౌన్సిలర్ తాడి రామకృష్ణ, యూనియన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు దాడి వెంకటరావు, కార్యదర్శి ఎస్.అజయ్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కశింకోట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నర్సింగబిల్లి సబ్ స్టేషన్ పరిధిలో 33 కేవీ, తాళ్లపాలెంలో 11 కేవీ ఏజీఎల్, జి.భీమవరంలో 11 కేవీ ఏజీఎల్ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల్లో భాగంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నర్సింగబిల్లి, జె.తుని, చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినపాలెం, పరవాడపాలెం, జమాదులపాలెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా కూడా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

కొత్తూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలం కొత్తూరు సెక్షన్ పరిధిలో 33కెవి సబ్ స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంపతిపురం, చిన సంపతిపురం, వేట జంగాలపాలెం, వెంకుపాలెం, సత్యనారాయణపురం, కూండ్రం, కుంచంగి తదితర గ్రామాల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

డ్రాయింగ్, క్విజ్ పోటీలు

సబ్బవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి వి.శిరీషా మాట్లాడుతూ.. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామన్నారు.

సమర్థంగా 2027 ప్రీ టెస్ట్ జనాభా గణన

» కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ (మ్యాప్) డాక్టర్ శర్మ

గూడెంకొత్తవీధి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో 2027 ప్రీ టెస్ట్ (ముందస్తు పరిశీలన సర్వే) జనాభా గణన సమర్థవంతంగా నిర్వహించాలని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ (మ్యాప్) డాక్టర్ వీవీఎల్ఎస్ శర్మ అన్నారు. బుధవారం పాడేరు ఆర్డీవో ఎంపీఎస్ లోకేశ్వరరావుతో కలిసి ఆయన రింతాడ పంచాయతీ పరిధి గ్రామాల్లో రెవెన్యూ ఉద్యోగులు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ప్రజలు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లతో ఆయన మాట్లాడారు. జనాభా గణనలో ఎదురవుతున్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ముందస్తు పరిశీలన సర్వేలో సమస్యలను తర్వాత సర్వేలో నియంత్రించేందుకు వీలుంటుందన్నారు. ఉద్యోగులు ఎక్కడా లోపాలు లేకుండా నిర్వహించాలన్నారు. గృహాల జియోట్యాగింగ్, మ్యాపింగ్, వసతుల వివరాలను పూర్తిగా తీసుకోవాలన్నారు. నెలాఖరు లోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏడీ సర్వేర్ దేవేంద్రుడు, చార్జి అధికారి, తహసీల్దార్ సీహెచ్ అన్నాజీరావు పాల్గొన్నారు.


ఉద్యోగులతో మాట్లాడుతున్న డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్(మ్యాప్) డాక్టర్ శర్మ

దివ్యాంగుల పునరావాస కేంద్రం సందర్శన

పాడేరురూరల్: కేంద్ర ప్రభుత్వ సమాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ జస్బిర్ సింగ్ బుధవారం పాడేరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఎబిలాటీ పీపుల్ సంస్థ నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. సంస్థ చేపడుతున్న కార్యక్రమాల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వ జనరల్ ఆస్ప త్రిలో సంబంధిత ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనం సందర్శించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు కె.కవిత, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్.హేమలత దేవి, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

» కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్

» వన్నాడాలో గ్రామస్థులు నిర్మించిన పాఠశాల ప్రారంభం


వన్నాడా గ్రామస్థులతో కలెక్టర్ దినేశ్‌కుమార్

పెదబయలు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ పేర్కొన్నారు. మండంలోని గోమంగి పంచాయితీలోని వన్నాడా గ్రామంలో దాతల సహాయంతో నిర్మించిచి ట్రైబల్ వెల్ఫర్ పాఠశాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణానికి పాఠశాల ఉపాధ్యాయుడు నవీన్, గ్రామస్థులు పడిన శ్రమను కొనియాడారు. ఓ ఉపాధ్యాయునికి వచ్చిన ఓ ఆలోచన పాఠశాల రూపురేఖలను మార్చిందన్నారు. ప్రతీ విషయానికి ప్రభుత్వంపై ఆధారపడకుండా చేయిచేయి కలిపి విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. చక్కటి వాతావరణంలో విద్యర్థులకు చక్కటి విద్యనందించి ప్రయోజకులు చేయాలని ఆకాంక్షించారు. ప్రతీ గ్రామంలో పీ4 విధానంలో భాగమై గొప్ప కార్యాలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడికి సన్మానించారు. కలెక్టర్, డీఈవోకు ఘన సత్కారం చే శారు. గ్రామంలో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల సమస్యలపై గ్రామస్థులు కలెక్టర్ కు విన్నవించారు. ఈ అభివృద్ధి పనులపై అంచనా వేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర బిందువుగా ఉన్నా గోమంగి పంచాయితీనీ ప్రత్యేక మండలంగా ప్రకటించాలనిమండల సాధన సమితి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీరావు, ఎంఈవో కృష్ణమూర్తి, పుష్పజోసెఫ్, సర్పంచ్ జెట్టో, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పరుగు పోటీలకు సచివాలయం ఉద్యోగి ఎంపిక


జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కొర్రా గోపీ

అనంతగిరి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపల్లి సచివాలయం వెల్ఫేర్ అండ్ అసిస్టెంట్ కొర్రా గోపి జాతీయ స్థాయి పరుగు పోటీలకు ఎంపికయ్యాడు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పరుగు పోటీలను బుధవారం నిర్వహించారు. 10కే, 5కే రన్‌లో కొర్రా గోపి ప్రతిభను కనబరిచి రెండోస్థానంలో నిలిచాడు. త్వరలో బీహార్‌లో జరిగే జాతీయస్థాయి పరుగు పోటీలకు అర్హత సాధించాడు. దీంతో తోటి సచివాలయం ఉద్యోగులు, మండలస్థాయి అధికారులు కొర్రా గోపిని అభినందించారు.

నిలకడగా విద్యార్థుల ఆరోగ్యం


కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యువో

కొయ్యూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు లోనై విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కోలుకుంటున్నారని సహాయ గిరిజన సంక్షేమశాఖాధికారి (ఏటీడబ్ల్యువో) క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం ఏటీడబ్ల్యువో కేజీహెచ్‌కు వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. వైద్యాధికారి సంపత్‌కుమార్ పర్యవేక్షణలో జర్తా హా సిని, టి. కీర్తి ప్రసన్న, మరియమ్మ గత నాలుగు రో జులుగా వైద్య సేవలు పొందుతూ కోలుకున్నారని, మరో ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జీ చేస్తామని వైద్యాధికారి తెలిపినట్టు ఏటీడబ్ల్యువో వివరించారు.

గిరిజన పూజారులకు శిక్షణ


శిక్షణ తరగతుల దరఖాస్తును సీఐకు అందచేస్తున్న దానధర్మ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

కొయ్యూరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో పూజారులకు శిక్షణ తరగతులు నిర్వహించటం అభినందనీయమని స్థానిక సీఐ శ్రీనివాసరావు, ఏపీ ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు పేర్కొన్నారు. వికాశ తరంగి ణి, దానధర్మ చారిటబుల్ ట్రస్టుసంయుక్తంగా డిసెంబరు 1 నుంచి హైదరాబాద్ చిన జియ్యర్ స్వామి ఆశ్రమం వేదికగా నిర్వహించనున్న ఉచిత శిక్షణ తరగతుల దరఖాస్తును సీఐ చేతుల మీదుగా ఆవిష్కరిచారు. ఈ శిక్షణలో పాల్గొన దలచిన పూజారుల నుంచి స్థానిక ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డీవీడీ ప్రసాద్ దరఖాస్తులు స్వీకరించి వారిని పంపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి పద్మరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజు, మహిళనేత ఉషతో పాటు గిరిజన పూజారులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి


ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చింతపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ రీమల నవభారత్ అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించారన్నారు. ఆమె ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సూరిబాబు, నేతలు లకే రమణ, నాయకులు శెట్టి ప్రసాద్, వంతల బాబూరావు, పాల్గొన్నారు.

రైతులను ప్రోత్సహించేందుకే కాఫీ ధరలు పెంపు

» జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్



పాడేరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులను ప్రోత్సాహించాలనే లక్ష్యంతోనే కాఫీ కొనుగోలు ధరలను పెంచామని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పోల్చితే కిలోకు రూ. 70 నుంచి రూ.100 వరకు ధర పెంచామన్నారు. ఏజెన్సీలో అధిక విస్తీర్ణంలో కాఫీ తోటలుండడంతోపాటు సుమారుగా లక్షన్నర మంది గిరిజనులు కాఫీ సాగుతో ఈ మద్దతు ధరలు అందించాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా ఈఏడాది జీసీసీ ద్వారా అరబికా పార్చిమెంట్ కాఫీని కిలో రూ.450, అరబికా చెర్రీ కిలో రూ.270లు, రొబస్టా కిలో రూ. 170లకు కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. దళారులను ఆశ్రయించవద్దని కోరారు.

వంట గ్యాస్ సిలెండర్లు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

» జీసీసీ చింతపల్లి డివిజన్ మేనేజర్ వెంకటేష్


సీలేరు జీసీసీ పెట్రోల్‌బంకులో రికార్డులను తనిఖీ చేస్తున్న వెంకటేష్

సీలేరు, నవంబరు 19 (ఆంధ్ర జ్యోతి): వంట గ్యాస్ సిలిండర్లను నిర్దేశిత ధరలకు కాకుండా, అధిక ధరలకు విక్రయించినట్టు ఫిర్యాదు అందితే చర్యలు తప్పవని చింతపల్లి జీసీసీ డివిజన్ మేనేజర్ బుక్కా వెంకటేష్ హెచ్చరించారు. బుధవారం సీలేరులోని జీసీసీ గ్యాస్ గొడౌన్, పెట్రోల్‌బంక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమ్మకాల, స్టాకు రిజిస్టర్లను తనిఖీ చేశారు. స్థానిక వైసీపీ నాయకులు వెంకటరావు, స్వర్ణలత, బుజ్జి సీలేరు గ్యాస్ గొడౌన్‌లో గ్యాస్‌ను రూ. 900 నుంచి రూ. 950 వరకు అమ్మకాలు జరుపుతున్నట్లు ఆయనకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ రేటు రూ. 880 మాత్రమే ఉందని, రూ. 900కు ఎం దుకు అమ్మకాలు జరుపుతున్నారని సిబ్బందిని నిలదీశారు. అనంతరం జీసీసీ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకు ని పెట్రోల్, డీజిల్ అమ్మకాల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. గ్యాస్ గొడౌన్ ఇన్‌చార్జి బంగారయ్య, పెట్రోల్ బంకు ఇన్‌చార్జి ఎంవీ రమణమూర్తి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర

అరకులోయ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక గురుకుల క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి బాలికల వెయిట్‌లిఫ్టింగ్ పోటీలు బుధవారం విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్, అరకు టీడీపీ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర, స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోష్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా దొన్నుదొర వెయిట్‌లిఫ్టింగ్ చేస్తూ పోటీలలో పాల్గొనేందుకు విచ్చేసిన బాలికలకు ప్రోత్సాహాన్ని అందించారు. సుమారు 30 మంది బాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్టు క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ పీఎస్ఎన్ మూర్తి తెలిపారు. మైదానంలో వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌ల పర్యవేక్షణలో ఈ పోటీలు సాగాయి. ఏ ఎంసీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొరిబొరి లక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు లకోయ్ మహాదేవ్, డుంబ్రిగుడ అధ్యక్షుడు కిల్లో ఆనందరావు, నాయకులు శెట్టి బాబూరావు , పెదలబుడు ఉపసర్పంచ్ చందూవిజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

'కాఫీ పండ్లకు గిట్టుబాటు ధర కల్పించాలి'


గిరిజన కాఫీ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పాలికి లక్కు

పాడేరురూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అరకు కాఫీ పండ్లకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన కాఫీ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పాలికి లక్కు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ, మ్యాక్స్ చిన్నకారు రైతు సంఘం చింతపల్లి వారు ప్రకటించిన కాఫీ పండ్లకు మద్దతు ధర గిట్టుబాటు కాదన్నారు. కిలో పార్చిమెంట్ కాఫీ ధర రూ. 540 ఉంటే కిలో కాఫీ పండ్లు రూ. 130కి తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడాది బోనస్ పెంచుతామని హామీ ఇచ్చిన ఐటీడీఏ తర్వాత తూతూ మంత్రంగా బోనస్‌తో చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఐటీడీఏ ఆదివాసీ కాఫీ రైతులకు అండగా ఉండాలన్నారు. ఐటీడీఏలో ఉన్న కొంత మంది అధికారులు రైతుల వద్ద తక్కువ ధరకు కాఫీని కొనుగోలు చేసి ఎక్కువ లాభాలను పొందుతున్నారని, దీనికి ఐటీడీఏ అధికారులు అడ్డుకట్టవేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర ప్రకటించకుంటే రైతులతో కలిసి ఐటీడీఏ ముట్టడిస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ఠ చర్యలు

» అడిషనల్ డిఎంహెచ్‌వో ప్రతాప్‌రెడ్డి


రాజేంద్రపాలెం పాఠశాలలో కిచెన్ రూంను పరిశీలిస్తున్న ప్రతాప్‌రెడ్డి

కొయ్యూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు వైద్యఆరోగ్యశాఖాధికారి టి. ప్రతాప్ రెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం ఆయన ఇటీవల ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థత గురైన చికిత్సపొందిన రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఇం దులో భాగంగా విద్యార్థుల అస్వస్థతకు వైద్య పరంగా కారణాలపై వైద్యాధికారిణి స్నేహలత ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం పాఠశాలకు వెళ్లి డిప్యూటీ వార్డెన్ జ్యోతిని, హెచ్ఎం గోపాలంతో సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను, కిచెన్‌రూంను వంట పాత్రలను పరిశీలించి పలు సూచనలందించారు. బాలికలు రుతు క్రమంలో తీసుకోవాల్సిన పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. చలి తీవ్రత ఉన్నందున కచ్చితంగా కాచిన గోరు వెచ్చని నీటిని విద్యార్థులకు ఇవ్వాలన్నారు. నిల్వ ఉన్న ఆహారాన్ని అందించ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ వెంట సీహెచ్‌వో ప్రశాంత్‌కుమార్, హెచ్‌వి భాగ్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

దళారుల నిరోధానికే కాఫీకి అంతర్జాతీయ ధరలు


మాట్లాడుతున్న డీఎం వెంకటేశ్

చింతపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో దళారీ వ్యవస్థను నియంత్రించి ఆదివాసీ రైతులు పండించిన కాఫీ గింజలకు అంతర్జాతీయ ధరలు అందించాలనే లక్ష్యంతో జీసీసీ కొన్నేళ్లుగా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తుందని స్థానిక డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేశ్ తెలిపారు. బుధవారం జీసీసీ ఉద్యోగులతో ఎండీ నిర్వహించి జూమ్ మీటింగ్‌లో కాఫీ ధరలు ప్రకటించారన్నారు. ఈఏడాది అపెక్స్ కమిటీ సిఫారసు మేరకు జీసీసీ గరిష్ఠ ధరలను నిర్ణయించినట్టు పేర్కొన్నారు. గిరిజన రైతులుపండించిన కాఫీ గింజలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామన్నారు.

50 మందికి రగ్గులు పంపిణీ

అనంతగిరి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తేనెపుట్టు, నందిగుమ్మి, తలారీపాడు, రేగం, మద్దిగరువు, డెక్కపురం, రాజుపాక గ్రామాల్లో పేదలు 50 మందికి మదర్ థెరిసా సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం రగ్గులను పంపిణీచేశారు. సంస్థ ప్రతినిధి ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో ఎన్నోఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఉపాధ్యాయుడు ఎస్.మల్లేశ్వరరావు, సంస్థ ప్రతినిధులు జోగులు, నాగులు, బాలరాజు, జె.రామన్న, తదితరులు పాల్గొన్నారు.

పశువుల్లో కృత్రిమ గర్భధారణతో మేలు: ఏడీ


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీ కిశోర్

పెదబయలు, నవంబర్ 19 (ఆంధ్రజ్యోతి): పశువుల్లో కృత్రిమ గర్భధారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని పెదబయలు ప్రాంతీయ పశు సం వర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నాతి కి శోర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన తన సిబ్బందితో మండలంలో మారుమూల గోమంగి, బొంగరం పంచాయితీల్లో సందర్శించి పశు యజమానుల తో మాట్లాడారు. పశువుల్లో కృత్రిమ గర్భధారణ, పశువుల్లో పాల ఉత్పత్తిపై సలహా సూచనలు అందించారు. అలాగే పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. పాముల మందులు ఎప్పటికప్పుడు పట్టించాలన్నా రు. ప్రతీ పశువుకు బీమా చేయించిట్యాగులు వేయాలన్నారు. ఆ సి బ్బంది కుమారి, బుచ్చిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృత శిశువు తరలింపులో అగచాట్లు

» అనారోగ్యంతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో మూడునెలల చిన్నారి మృతి

» అంబులెన్స్ సదుపాయం లేక తల్లిదండ్రుల అవస్థలు


పాడేరునుంచి మృతి చెందిన చిన్నారిని ఆటోలో స్వగ్రామానికి తీసుకువెళ్తున్న కుటుంబ సభ్యులు

పాడేరురూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మృతి చెందిన చిన్నారి శిశువు తరలింపులో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. మూల్ నివాసీ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ల వైకుమార్ అందించిన వివరాలివి.. పెదబయలు మండలం లింగేటి పంచాయతీ వనకొత్తూరుకు చెందిన కె.శ్రీకాంత్ మూడు నెలల కుమార్తె అనారోగ్యానికి గురైతే సమీపంలోని గోమంగి పీహెచ్‌సీకి మంగళవారం తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్య కోసం బుధవారం పాడేరు జిల్లా ఆస్పత్రికి చిన్నారిని తీసుకువచ్చి చేర్పించిన గంటలోనే పాప మృతి చెందింది. మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యం కల్పించలేదు. చిన్న పిల్ల అయినందున అంబులెన్స్ ఇచ్చే పరిస్థితి ఉండదని అధికారులు చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితిలో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఆటోలో స్వగ్రామానికి తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్థిక స్తోమత లేక కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆస్పత్రిలో ఎవరు మరణించినా అంబులెన్స్ సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని కుమార్ డిమాండ్ చేశారు.

రైతుల కోసం పలు సంక్షేమ పథకాలు: గిడ్డి ఈశ్వరి


గురుపల్లిలో రైతులతో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

పాడేరురూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో లబ్ధి పొందిన రైతులు నిధులను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి సూచించారు. బుధవారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి కాడెలి పంచాయతీ గురుపల్లి గ్రా మాన్ని సందర్శించి లబ్ధిదారులతో ముచ్చటించారు. పీఎం కిసాన్ నిధులు మంజూరుపై లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.రత్నకుమారి, పీఏసీఎస్ చైర్మన్ డ ప్పోడి వెంకటరమణ, నాయకులు గబ్బాడ కుమారి, సుబ్బలక్ష్మి, ఆర్.కొండబాబు, ఎల్.పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలు విద్యలో సత్తాచాటిన విద్యార్థికి సన్మానం


రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచిన గిరిబాబును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పాడేరురూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో పాడేరులోని లోచలిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గెమ్మెలి గిరిబాబు(13)అనే విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థి గిరిబాబును బుధవారం పాఠశాల హెచ్ఎం జీవీవీ.ప్రసాద్, వసతిగృహం నిర్వాహకులు పి.చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థి తల్లిదండ్రులు అర్జున్, చిలకమ్మ. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు


ముంచంగిపుట్టులో వాహన తనిఖీల్లో ఎస్ఐ రామకృష్ణ

ముంచంగిపుట్టు, నవంబరు 19, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ జె.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపడుతున్నారు. వరుస మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎదురుకాల్పుల సమయంలో గాయాలు తగిలిన మావోలు సరిహద్దు గ్రామాల్లో దలదాచుకొనే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో విస్తృత వాహన తనిఖీలను చేస్తున్నారు. పాదచారుల బ్యాగులు, చేతి సంచులను సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి పంపిస్తున్నారు. వివరాలను రికార్డు చేస్తున్నారు.

జి.మాడుగుల: వాహన దారులు తప్పక రికార్డులు కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ షణ్ముఖరావు సూచించారు. బుధవారం జీఎం కొత్తూరు, సంతబయలు సమీపంలో పాడేరు నుంచి చింతపల్లి రాకపోకల వాహనాలను ఆపి తనిఖీలు చేశారు.

టీడీపీ నేత అప్పలస్వామి మృతి తీరని లోటు


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్

హుకుంపేట, నవంబరు 19: మండలంలో టిటింగ్‌వలస సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత చొంపి అప్పలస్వామి మృతి చెందారు. హుకుంపేటలోని అప్పలస్వామి కుటుంబ సభ్యులను జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌మార్ బుధవారం పరామర్శించారు. అప్పలస్వామి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. కుటుంబాన్ని పార్టీపరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం, టీడీపీ నేతలు సాగర సుబ్బారావు, పాండురంగస్వామి, త్రినాథ్, మురళీ, భాస్కరరావు, మత్స్యరాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి: ఎంఈవో

చింతపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గిరిజన మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలని స్థానిక ఎంఈవో-2 గెమ్మెలి బోడం నాయుడు అన్నారు. బుధవారం స్థానిక గిరిజన భవన్‌లో వాసవ్య మహిళా మండలి ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో గిరిజన మహిళలకు కుట్టు మిషన్‌పై శిక్షణ ప్రారంభించారు. వాసవ్య మహిళా మండలి మండల కోఆర్డినేటర్ సుబ్బారావు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు మహిళలకు శిక్షణ ఇస్తామన్నారు ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి పాల్గొన్నారు.

దేశ భక్తి పాటల పోటీలు

డుంబ్రిగుడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ సునీత ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు పాటల పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు దేశభక్తి పాటలను ఆలపించారు. అధ్యాపకులు కమలాకర్, దివాకర్, ఉపాధ్యాయిని సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో సామూహిక గంగా హారతి

సీలేరు, నవంబరు 19 , (ఆంధ్రజ్యోతి) : సీలేరులో కార్తీకమాసం సందర్భంగా బుధవారం సా యంత్రం శివాలయ అర్చకులు రామశర్మ ఆధ్వర్యంలో సీలేరు నది ఒడ్డున గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నది వద్దకు పూజా సామగ్రితో ఊరేగింపు వెళ్లి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరందీపాలను వెలిగించి నదిలో వదిలారు. అనంతరం ఆలయంలో ఆకాశ దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు.

కొట్నాబిల్లి రింగ్ రోడ్డుకు మోక్షం


కొట్నాబిల్లి రింగ్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న కూలీలు

ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభం
ఎనిమిది గ్రామాల గిరిజన ప్రజలకు ఉపయుక్తం
ఎమ్మెల్యే రాజు చొరవపై సర్వత్రా హర్షం

రావికమతం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా నిలిచిపోయిన కొట్నాబిల్లి రింగ్ రోడ్డుకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చొరవతో ఎట్టకేలకు ఈ రహదారి నిర్మాణం ప్రారంభమైంది. రెండు రోజులుగా పనులు చురుగ్గా సాగుతుండడంతో ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

చినపాచిల చెరకు తూనిక కేంద్రం నుంచి కొట్నాబిల్లి మీదుగా టి.అర్జాపురం వరకు ఎనిమిది గ్రామాలకు కలుపుతూ 12 కిలోమీటర్ల మేర మట్టి మార్గం ఉండేది. రావికమతంతో పాటు కొత్తకోటకు వెళ్లాలంటే ఎనిమిది గ్రామాల గిరిజన ప్రజలకు ఇదే ఆధారం. మట్టి మార్గం కావడంతో రాకపోకలు వారంతా నానా ఇబ్బందులు పడేవారు. అయితే 2008-09లో అప్పటి జడ్పీటీసీ సభ్యుడు ఆసరి వాసుగోవిందరావు కృషితో ఈ మట్టి రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేశారు. దీంతో ఆయా గ్రామాల గిరిజనుల రహదారి కష్టాలు తొలగాయని ఆనందపడ్డారు. అయితే ఇది ఎంతో కాలం నిలవ లేదు.

ఈ ప్రాంతంలో విలువైన గ్రానైట్ నిక్షేపాలు ఉండడంతో బడా వ్యాపారులు కళ్లు పడ్డాయి. స్వచ్ఛమైన తాగునీరు, మౌలిక సౌకర్యాలు సమకూర్చుతామని అమాయక గిరిజనులను వాను నమ్మబలికారు. నాయకుల అండతో గ్రానైట్ అనుమతులు పొందారు. తద్వారా గ్రానైట్ తవ్వకాలు ప్రారంభించిన వ్యాపారులు పెద్ద పెద్ద ట్రాలర్లతో పరిమితికి మించి ఈ రోడ్డుపై రాకపోకలు సాగించడంతో రోడ్డు అడుగడుగునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు మొత్తం ధ్వంసమైంది. దీంతో ఎనిమిది గ్రామాల గిరిజన ప్రజలకు రహదారి కష్టాలు మొదటికొచ్చాయి.

అంబులెన్స్ రాలేని దుస్థితి

ఈ రహదారి ధ్వంసం కావడంతో ఎనిమిది గ్రామాల్లో ఎవరికి రోగం వచ్చినా కనీసం 108 వాహనం కూడా వచ్చేది కాదు. గర్భిణులకు పురిటి నొప్పులొస్తే డోలీ కట్టి ఆసుపత్రికి మోసుకువెళ్లే సందర్భాలెన్నో. దీంతో ఈ రహదారిని అభివృద్ధి చేయాలని పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఆయా గ్రామాల గిరిజన ప్రజలు మొరపెట్టుకున్నారు. అయినప్పటికీ వారి విజ్ఞప్తులు ఫలితం దక్కలేదు. చేసేది లేక గ్రానైట్ తవ్వకాలు, భారీ వాహనాలను పలుమార్లు అడ్డగించారు. దీంతో గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా తారు రోడ్డుగా అభివృద్ధికి అనుమతులు మంజూరు చేసి టెండర్ ఖరారు చేశారు. ఈ పనులకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డును తవ్వేసి మెటల్‌పరిచి, ఆపై నిధులు విడుదల కాలేదని మధ్యలో ఆపేశారు. దీంతో రాకపోకలు సాగించడానికి గిరిజనులు ప్రత్యక్ష నరకం చూస్తున్నారు.

ఎమ్మెల్యే రాజు చొరవతో రోడ్డు పనులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంత గిరిజన ప్రజలు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దృష్టికి రింగ్ రోడ్డు సమస్యను తీసుకువెళ్లారు. దీనికి ఎమ్మెల్యే వెంటనే స్పందించి కాంట్రాక్టర్‌తో మాట్లాడి నిధులకు హామీ ఇచ్చారు.


గడబపాలెం వద్ద తేలిన రాళ్లను కొత్తగా రోలింగ్ చేస్తున్న దృశ్యం

దీంతో కాంట్రాక్టర్ మళ్లీ రోడ్డు నిర్మాణ పనులను పునఃప్రారంభించారు. అయితే బిల్లు చెల్లింపునకు నిధులు విడుదల కాలేదన్న షాక్‌తో కాంట్రాక్టర్ మళ్లీ రోడ్డు నిర్మాణ పనులు నిలిపేశారు. ఏడాది దాటినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో ఈ ఏడాది వర్షాలకు రోడ్డుపై వేసిన నల్ల పిక్క మరింత తేలిపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. దీంతో సమస్యను ఈ ప్రాంత గిరిజనులు మళ్లీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. మరలా కాంట్రాక్టర్‌తో ఎమ్మెల్యే మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. దీంతో నాలుగు రోజులు రోడ్డు పనులను కాంట్రాక్టర్ చురుగ్గా చేపడతున్నారు.

ముందుగా పాత కొట్నాబిల్లి నుంచి చినపాచిల తూనిక కేంద్రం వరకు తారు రోడ్డుగా అభివృద్ధి చేస్తామని పీఆర్ డీఈ శ్రీహరి తెలిపారు. రెండో దఫా పాత కొట్నాబిల్లి నుంచి టి.అర్జాపురం వరకు పూర్తి చేస్తామన్నారు. అయితే రాత్రి సమయంలో రోడ్డుపై నుంచి ట్రాలీలు వస్తే ఆయా గ్రామాల ప్రజలే నిలువరించాలని కోరారు. ఈ విషయాన్ని క్వారీ నిర్వహకులకు నోటీసులు కూడా ఇచ్చామన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

▸▸ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి


రైతులకు అన్నదాత సుఖీభవ పథకం చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

మాడుగుల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులకు అన్ని విధాలా అండగా ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం అన్నదాత సుఖీభవ పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 45,340 మంది రైతులకు రూ.29.7 కోట్లు మంజూరయ్యాయని, నేరుగా రైతు ఖాతాల్లోకి డబ్బులు జమయ్యాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం రైతులకు అవసరమయ్యే వ్యవసాయ పనిముట్లను రాయితీపై అందించేలా చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు పోలుపర్తి సత్యవతి, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నందారపు సన్యాసిరావు, పుప్పాల రమేశ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల లక్ష్మీనారాయణ, వడ్డాది గోపాలవర్మ, ఉండూరు దేముడు పాల్గొన్నారు.

ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి



సదస్సులో మాట్లాడుతున్న ఏవో పార్థసారథి

నాతవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సరైన ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని మండల పరిషత్ పరిపాలనాధికారి పి.పార్థసారథి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధిపై సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమష్టిగా నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి సాధించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులతో పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలని సూచించారు. అలాగే తాగునీటి సదుపాయం కల్పించాలని, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో తెగుళ్ల గుర్తింపునకు అధ్యయనం


మత్స్యవానిపాలెం గ్రామంలో వరి కంకులను సేకరిస్తున్న శాస్త్రవేతలు

రావికమతం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వరి పంటను ఆశించే పలు రకాల తెగుళ్లను గుర్తించేందుకు హైదారాబాద్ వరి పరిశోధన సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు, కొండెంపూడి కృషివిజ్ఞాన శాస్త్రవేత్తలు సంయుక్తంగా అధ్యయనం చేశారు. మండలంలోని మత్స్యవానిపాలెం, మేడివాడ, కానాడ తదితర గ్రామాల్లో కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రాజ్‌కుమార్ పర్యవేక్షణలో శాస్త్రవేత్తలు సౌజన్య, అనిల్ తదితరులు బుధవారం వారు పర్యటించారు. ఈ సందర్భంగా వరిపై ఆశించే ప్రస్తుతం మానిఫండ్, పాముపొడ, ఆకుమచ్చ, పాచి తదితర తెగుళ్లను గుర్తించి నమూనాలు సేకరించారు. ఇక్కడ వాతావరణం బట్టి ఏ రకం వరిలో ఏయే తెగుళ్ల వస్తున్నాయే అధ్యయనం చేయడానికి ఈ నమూనాలు సేకరించినట్టు శాస్త్రవేత్తలు తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం..

▸▸ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి

దేవరాపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గ్రామంలో హరిత రాయబారులు వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా అందించాలన్నారు. కాలువల్లో చెత్త వేయకూడదన్నారు. ప్రతి 50 ఇళ్లకు సీఆర్పీలు వెళ్లి అవగాహన కల్పిస్తారన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, ఎంపీడీవో సువర్ణరాజు, పరిపాలన అధికారి డీవీ.లక్ష్మీనారాయణ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ త్రినాథ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి: ఎమ్మెల్యే రాజు


నాలుగు మండలాల రైతులకు రూ.33.5 కోట్ల చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాజు

రోలుగుంట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందుతుందన్నారు. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే ఈ పథకం అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన 39213 మంది రైతులకు పీఎం కిసాన్ కింద రూ.7.84 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద 51260 మంది రైతులకు రూ.25.63 కోట్లు చొప్పున మొత్తం రూ.33.5 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. రోలుగుంట మండలానికి సంబంధించి 19238 మంది రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ నిధులను జమ చేసినట్టు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను శతశాతం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగమ్మ, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఏవో చిరంజీవి, ఎంపీటీసీ సభ్యుడు సుర్ల రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు పంచాడ చంద్ర, నాయకులు గుములూరు చంద్రమౌళి, కోలిపల్లి ఈశ్వరరావు, లగుడు సత్తిబాబు, రొంగలి రమణ, బంటు రాజు, కర్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు


ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సుబ్బన్న, నాయకులు

నర్సీపట్నం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావుపేటలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ దేశ ప్రధానిగా అధికారం చేపట్టిన తొలి రోజుల్లోనే ఇందిరాగాంధీ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారన్నారు. పేద ప్రజల కోసం బ్యాంకులను జాతీయం చేయడం వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధ, ఉపాధ్యక్షుడు ముత్యాల శివ, మండల అధ్యక్షుడు చింతల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో...

మాడుగుల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాడుగుల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల గవరవీధి వెళ్లే దారిలోని నాలుగు రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నిన్‌చార్జి పడాల కొండలరావు ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యురాలు భీమరశెట్టి భవాని, స్థానిక నేత పైడియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ: ఇద్దరికి తీవ్ర గాయాలు

▸▸ హైవేపై నిలిచిపోయిన ట్రాఫిక్

ఎలమంచిలి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగుపాలెం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుర్తు తెలియని లారీ, బైక్ ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. తుని నుంచి అనకాపల్లి వైపు వీరు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బైక్ ఉన్న ఈ ఇద్దరు యువకులు సంఘటనా స్థలంలో తీవ్ర గాయాలతో ఉండడంతో స్థానిక పెట్రోలింగ్ పోలీసులు వెంటనే వారిని హైవే అంబులెన్స్‌లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ఈ యువకుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలం వద్ద బైక్ మాత్రమేఉందని, ఢీకొన్న వాహనం అక్కడినుంచి వెళ్లిపోయినట్టు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే హైవేపై ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఘటనా స్థలాన్ని రూరల్ ఎస్ఐ ఉపేంద్ర చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

శివాలయం మార్కెట్‌లో ట్రాఫిక్ నియంత్రణ

దేవరాపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వనదేవీశ్వర ఆలయం వద్ద కూరకాయల మార్కెట్‌లో బుధవారం ఎస్ఐ పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రించారు. దేవరాపల్లి-విశాఖపట్నం రహదారి కావడంతో రైతులు తెచ్చిన కూరకాయలు ఉంచడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. దీన్ని నియంత్రించడం కోసం సిబ్బందిని ఏర్పాటు చేశారు.

కేబీ రోడ్డులో బండరాళ్ల లారీ బోల్తా

బుచ్చెయ్యపేట నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కశింకోట-బంగారు మెట్ట (కేబీ) రోడ్డు నీలకంఠపురం మలుపు వద్ద బండ రాళ్లతో వెళుతున్న ట్రాలీ లారీ బోల్తా పడింది. బంగారు మెట్ట నుంచి అనకాపల్లికి వెళుతుండగా బుధవారం మధ్యాహ్నం పన్నెండు గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. లారీలో గల పెద్ద పెద్ద బండరాళ్లు ఆ పక్కనే ఉన్న పొలంలో పడ్డాయి. పరిమితికి మించి బండరాళ్లను రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.


రహదారిపై బోల్తాపడ్డ లారీ

శివపురంలో ఘనంగా అంబలం పూజ


శివపురం ఆంజనేయస్వామి గుడి వద్ద వడి పూజలో పాల్గొన్న చింతకాయల పద్మావతి

నర్సీపట్నం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి శివపురం ఆంజనేయ స్వామి గుడి వద్ద అయ్యప్ప సామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి జరిగిన వడి కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వాములకు వడి నిర్వహించారు. నెల రోజులుగా వడి పెట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పైల గోవింద్, డి.తాతాజీ,ఎస్. పెదబాబు పాల్గొన్నారు.

శారదానగర్‌లో సామూహిక సీమంతాలు


సత్యసాయి బాబా మందిరంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం అర్బన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): శారదానగర్‌లోని సత్యసాయిబాబా మందిరంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సత్యసాయి బాబా శతవర్ష జయంతి సందర్భంగా 62 మంది గర్భిణులకు సీమంతాలు చేశారు. అలాగే జడ్పీటీసీ సభ్యుడు సుకల రమణమ్మను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామకృష్ణ, నానాజీ, రమణ, కనకయ్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కార్తీక వన భోజనాలు

▸▸ బలిఘట్టంలో గురుకుల పాఠశాల విద్యార్థుల పిక్నిక్


విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు

నర్సీపట్నం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కార్తీక వన భోజనాల కార్యకరమం ఉత్సాహంగా సాగుతోంది. బలిఘట్టంలోని ఉత్తర వాహిని వద్ద ప్రిన్సిపాల్ దేవరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంజేపీ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థులు పిక్నిక్ చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన విన్యాసాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉత్సాహంగా సందడి చేశారు.

పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ

మాకవరపాలెం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పర్యావరణంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో చాయిసుధ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు బుధవారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతీ రోడ్డులో మొక్కలు నాటాలని సూచించారు. అప్పుడే పర్యావరణంతో పాటు పచ్చదనం పెరుగుతుందన్నారు. దీనివల్ల గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. ఈ అంశంపై గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చాలని కోరారు.

టెన్త్ పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించండి

మాకవరపాలెం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని విద్యా శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి సూచించారు. మాకవరపాలెం, తామరం ఉన్నత పాఠశాలలను బుధవారం పరిశీలించారు. అనంతరం విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో డెస్కులు, విద్యుత్, నీటి సదుపాయాలతో పాటు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పరీక్షల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మూర్తి, మాకవరపాలెం హైస్కూల్ హెచ్ఎం నారాయణరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాలకు రికార్డులు తప్పనిసరి

కృష్ణాదేవిపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): వాహనాలకు అన్ని రికార్డులు తప్పనిసరిగా ఉండాలని గొలుగొండ ఎస్ఐ పి.రామారావు స్పష్టం చేశారు. బుధవారం కృష్ణాదేవిపేట-నర్సీపట్నం మార్గంలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సుల కాల పరిమితి తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు గురుమూర్తి, నూకరాజు, దేముడు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబానికి చేయూత

కృష్ణాదేవిపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఏఎల్ పురంలోని నిరుపేద పారిశుధ్య కుటుంబానికి బుధవారం నిత్యావసర సరకులు అందించారు. మేజర్ పంచాయతీలో పెదపూడి ఎర్నియ (68) సుమారు 30 ఏళ్లుగా పారిశుధ్య కార్మికుడిగా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబానికి 25 కిలోల బియ్యం, నూనె, ఇతర నిత్యావసర సరకులతో పాటు కొంత నగదును స్థానికుడు బేరా లోవరాజు అందించారు. సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

నీలకంఠాపురంలో పశు వైద్య శిబిరం

బుచ్చెయ్యపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. సుమారు 56 పశువులకు వైద్యులు చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా డీడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ పశువులు పెంపకం, వాటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, పశు సంవర్ధక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్, వైద్యులు రాము, పద్మజ, తురకలపూడి పీఏసీఎస్ అధ్యక్షులు కె.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

286 ఉపాధి పనుల గుర్తింపు

రావికమతం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినపాచిల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టేందుకు 286 పనులను గుర్తించామని ఏపీవో చిన్నారావు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కోమటి రామలక్ష్మి అధ్యక్షతన బుధవారం వేతనదారులతో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా ఫారంపండ్, కందకాలు, నీటి నిల్వలు పెంచేందుకు ఇంకుడు గుంతలు, చెరువుల్లో పూడిక తీతలు, పంట కాలువులు, చేపల పెంపకం, పొలాలకు రోడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టవచ్చునని వివరించారు. పనుల్లో ఎటువంటి అవకతవకలకు అస్కారం లేకుండా ప్రభుత్వం వేతనదారులకు ముఖాధారిత హాజరు ప్రవేశ పెట్టిందని ఆయన తెలిపారు. ఉపాధి పనుల కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోమటి శంకరావు, ఎంపటీసీ సభ్యురాలు ముచ్చకర్ల గంగాభవానీ పాల్గొన్నారు.

బాలికలను బడి చేర్చాలని ప్రచారం

దేవరాపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆడ పిల్లలను బడికి పంపించండి.. భవిష్యత్‌కు బంగారు బాట వేసేలా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటాం.. అని సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పూడి వెంకటరావు సూచించారు. మండలంలోని బేతపూడి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో చదువుకుని మధ్యలో మానివేసిన విద్యార్థినుల ఇళ్లకు బుధవారం ఆయన, పిల్లలకు బడికి పంపాలని కోరారు. అలాగే తామరబ్బ, చింతలపూడి పంచాయతీ శివారు గ్రామాల్లో ప్రచారం చేశారు. పలువురు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్పుతామని అంగీకారపత్రం తీసుకున్నట్టు రిసోర్స్ పర్సన్ వెంకటరావు తెలిపారు.

శ్మశాన వాటికలో బోరు నిర్మాణం

దేవరాపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎ.కొత్తపల్లి శివారు సంజీవపురం శ్మశాన వాటికలో బోరు నిర్మాణ పనులను ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి బుధవారం ప్రారంభించారు. మండల పరిషత్, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఈ బోరు నిర్మిస్తున్నట్టు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, సర్పంచ్ చింతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవపై అవగాహన

బుచ్చెయ్యపేట నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవపై బుధవారం కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. పథకం గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం జమ చేసిన డబ్బును వ్యవసాయానికి వినియోగించాలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజుకుమార్ సూచించారు. శాస్త్రవేత్తలు ఎస్.సత్తిబాబు, పి.బాబు, విమల, పాల్గొన్నారు.

కేజే పురంలో క్విజ్ పోటీలు

మాడుగుల రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేజే పురం గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అంతకు ముందు దివంగత నేత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి శృతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి దర్శనానికి సర్వం సిద్ధం

రేపటి నుంచే మార్గశిర మాసోత్సవాలు

ఆలయంలో విస్తృతస్థాయిలో ఏర్పాట్లు



మహారాణిపేట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, ఆరోగ్యాన్ని, సంపదను ఇచ్చే చల్లని తల్లిగా భావించే విశాఖ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.



కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం

ఆలయంలో నిత్యాన్నదానం

అమ్మవారి దేవస్థానంలో భక్తులకు రోజూ నిత్య అన్నదానం చేపడతారు. కొత్తరోడ్డు జగన్నాథస్వామి ఆలయంలో ఇందుకు ఏర్పాట్లు చేశారు. మార్గశిర మాసంలో భక్తులు అమ్మవారి మాలధారణ దీక్షలు చేపడతారు. అనేక మంది భక్తులు మార్గశిర దీక్ష పేరుతో ఆకు పచ్చని వస్త్రాలు ధరిస్తారు. గత దశాబ్దకాలం నుంచి కనకమహాలక్ష్మి అమ్మవారి దీక్ష పాటిస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

బురుజుపేటలో వెలసిన అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఈ నెల 21న ప్రారంభమై, డిసెంబరు 19 వరకు కొనసాగుతాయి. ఏటా ఈ మాసంలో దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పర్వదినాలు, అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన గురువారం నాడు వేలాదిగా భక్తులు రావడం పరిపాటి. ఆలయాల వద్ద జరిగే దుస్సంఘటనలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఆదేశాలతో ఆలయ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీలు గురువారం కావడంతో, ఆ రోజుల్లో పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దర్శనం సాఫీగా జరిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 20 అర్ధరాత్రి దాటాక 12.01 గంటల నుంచి 2.30 గంటల వరకు కనకమహాలక్ష్మి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరుగుతాయి.

విశేష పూజలు

రోజూ ఉదయం 5, మధ్యాహ్నం 12, సాయంత్రం 6 గంటలకు పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన జరుగుతుంది. ఉదయం 8.30 నుంచి శ్రీచక్రార్చన, మహాలక్ష్మి హోమం నిర్వహిస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు సర్వదర్శనానికి భక్తులను అనుమతిస్తారు. ఆలయ మండపంలో రోజూ మూడు పూటలా వైదిక పూజాది కార్యక్రమాలు జరుగుతాయి.

నేరుగా భక్తులు పూజలు చేసుకోవడం ఇక్కడ ప్రత్యేకత

సుమారు వందేళ్ల క్రితం విశాఖలోని బురుజుపేట చిన్నగ్రామం. అమ్మవారు గ్రామస్థుల పూజలందు కునేవారు. గర్భాలయం రోడ్డు మధ్యలో ఉండేది. నల్లరాయిని తీసుకువచ్చి గర్భాలయంగా మార్చి అమ్మవారి అభీష్టం మేరకు ఆలయ గోపురం పైకప్పు లేకుండానే నిర్మించారు. సాధారణంగా ఆలయాల్లో వేదపండితులు, అర్చకులు మూలవిరాట్‌కు పూజలు చేసి, అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించడం ఆనవాయితీ. కానీ కనకమహాలక్ష్మి అమ్మవారి మూల విరాట్‌కు భక్తులు స్వయంగా కొబ్బరి కాయ కొట్టి పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించుకోవచ్చు. మొక్కులు చెల్లించుకోవచ్చు. అదే ఈ ఆలయం ప్రత్యేకత. 24 గంటలూ ఆలయం తెరిచే ఉంటుంది.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

» 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' రెండో విడత పెట్టుబడి సాయం పంపిణీలో ఎమ్మెల్యే 'పంచకర్ల'

» జిల్లాలోని 2,42,480 మంది రైతులకు రూ.158.4 కోట్లు విడుదల : జేసీ

సబ్బవరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా రైతాంగానికి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత పెట్టుబడి సాయం పంపిణీని బుధవారం సబ్బవరం ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చుతున్నట్టు చెప్పారు. అన్నదాతలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సాయాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నివర్గాల సంక్షేమానికి అహర్నిశలూ కృషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత పెట్టుబడి సాయం కింద అనకాపల్లి జిల్లాలో 2,42,480 మంది రైతులకు రూ. ఏడు వేలు చొప్పున రూ.158.4 కోట్లను ప్రభుత్వ విడుదల చేసినట్టు చెప్పారు. అంతకు ముందు పీఎం మోదీ, సీఎం చంద్రబాబు వర్చువల్ ప్రసంగాలను అంతా వీక్షించారు. జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాదేవి, వ్యవసాయ శాఖ ఏడీ సుబ్రహ్మణ్యం, ప్రత్యేకాధికారి ఋలు ఎస్‌డీ అనిత, రమామణి, తహశీల్దార్ బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ, ఏవో పోతల సత్యనారాయణ, ఎంపీపీ బోకం సూర్యకుమారి, వైస్ ఎంపీపీలు, ఝాన్సీలక్ష్మీరాణి, మామిడి లక్ష్మి, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, మూడు మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



నాతవరంలో నమూనా చెక్కు పంపిణీలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న

డ్రోన్‌ల కొనుగోలుకు ముందుకు వస్తే రుణాలు : అయ్యన్న

నాతవరం: రాష్ట్రంలో రైతన్నలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. నాతవరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బుధవారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత పెట్టుబడి సాయం పంపిణీలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. రాష్ట్రంలో 46 లక్షల 86వేల మంది రైతులకు రెండో విడత మూడు వేల 130 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయంగా బ్యాంకుల్లో జమ చేస్తున్నట్టు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులు ఉత్సాహం చూపాలన్నారు. డ్రోన్‌ల కొనుగోలుకు రైతులు ముందుకు వస్తే కో- ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు కూడా మంజూరు చేయిస్తానని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆర్డీవో వీవీ రమణ టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నర్సీపట్నం జడ్పీటీసీ రమణమ్మ, టీడీపీ జిల్లా కార్యదర్శి లాలం కాశీ నాయుడు, సీనియర్ నాయకులు బోళం రామ్‌ప్రసాద్ అప్పిరెడ్డి మాణిక్యం, సింగంపల్లి సన్యాసిదేముడు అంకంరెడ్డి నానిబాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కె.మరిడియ్య, ఏఎంసీ డైరెక్టర్ వీవీ కృష్ణారావు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

తెప్ప బోల్తా పడి మత్స్యకారుడి మృతి

... 5వ పేజీ తరువాయి

కొట్టుకు వచ్చింది. మృతుడుకి భార్య అప్పలనర్సమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ముత్యాలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ కళ్యాణ్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని కుటుంబాన్ని జనసేన పార్టీ మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్‌బాబు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కన్నూరు వెంకటరమణ, మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలుతో పాటు పలువురు కూటమి నాయకులు పరామర్శించారు.

తమలపాకు రైతు విలవిల

... 5వ పేజీ తరువాయి

ఉన్నాయి. రైతులకు గతేడాది వేసిన ముదర తోటలే ఆదాయాన్ని ఇస్తాయి. మొక్క తోటలో ఫిబ్రవరి నుంచి తమలపాకులు కోతకు వస్తాయి. మొంథా తుఫాన్ వలన ముదర తోటలు పూర్తిగా చనిపోవడంతో రైతులు నష్టపోయారు. అధికారులు పంట నష్టాన్ని సరిగ్గా అంచనా వేయలేదని, తయారు చేసిన నష్టపరిహారం జాబితాలో అనర్హుల పేర్లను చేర్చినట్టు రైతులు ఆరోపిస్తున్నారు. దీనిపై సత్యవరం, మాసాహెబ్‌పేట గ్రామాల్లో కొంతమంది అధికారులు రూపొందించిన జాబితాను ఫ్లెక్సీలు వేసి గ్రామాల్లో నిలిపారు. తమలపాకు తోటలు చనిపోతున్నాయని, ప్రభుత్వం స్పందించి సర్వే చేసి ప్రస్తుతం చనిపోయిన తమలపాకు తోటలకు నష్టపరిహారం అందజేయాలని రైతులు కోరుతున్నారు.

ఖాతాల్లో రూ.158.4 కోట్లు జమ

... 5వ పేజీ తరువాయి

అందజేశారు. సబ్బవరం ప్రభుత్వ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర హాజరయ్యారు. పాయకరావుపేట మండలం పీఎల్ పురంలో స్థానిక ప్రజాప్రతినిధులు రైతులకు చెక్కులు అందజేశారు. చోడవరం నియోజకవర్గం రోలుగుంటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, స్థానిక నేతలు పాల్గొని రైతులకు చెక్కులు అందజేశారు. మాడుగుల నియోజకవర్గం మాడుగులలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ హాజరయ్యారు.

పద్మనాభుని దీపోత్సవం

... 5వ పేజీ తరువాయి

దీపాలను వెలిగించేశారు. కుంతీమాధవస్వామి ఆలయం నుంచి సాయంత్రం నాలుగు గంటల సమయంలో శ్రీదేవి, భూదేవి సమేత అనంతపద్మనాభుని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై నిలిపి తప్పెటగుళ్లు, పులివేషాలు, కోలాటం బృందాల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా తొలి పావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 5.30 గంటలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం తొలి పావంచా వద్ద జేగంట కొట్టగానే భక్తులు మెట్లపై అప్పటికే సిద్ధం చేసుకున్న దీపాలను ఒక్కసారిగా వెలిగించారు. దీంతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానమైంది. కొండపైన, దిగువన భక్తులకు దాతలు ఉచితంగా ప్రసాదాలు పంపిణీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో 500మంది పోలీసులు ట్రాఫిక్ నియంత్రణతోపాటు శాంతిభద్రతలు, ఇతర బందోబస్తు పనులు చేపట్టారు. కమాండ్ కంట్రోల్ ఏర్పాటుచేసిన పోలీసులు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ఉత్సవం మొత్తాన్ని పర్యవేక్షించారు. ఉత్సవానికి సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన ఎమ్మెల్యే గంటాతో కలిసి తొలి పావంచా వద్ద స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, టీడీపీ సీనియర్ నాయకులు దామోదరరావు, నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

కెనాల్‌లో మునిగి యువకుడి గల్లంతు

మోతుగూడెం/చింతూరు, నవనంబరు 19(ఆంధ్రజ్యోతి): పొల్లూరు జల విద్యుత్ ఉత్పాన కేంద్రంకు చెందిన కెనాల్‌లో మునిగి గనిశెట్టి జగదీష్(26) అనే యువకుడు గల్లంతయ్యాడు. అల్లూరిసీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంలో ఈ ఘటన బుధవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నుంచి గనిశెట్టి జగదీష్, బీ.చిరంజీవి, కె.భాను, ఆర్.రాందేవ్, పీ.నాగేంద్ర, బీ.హరిలు మోతూగూడెం జలపాతాలు తదితర దృశ్యాలను సందర్శించేందుకు ఒక కారులో అందరూ కలిసి మోతుగూడెం వచ్చారు. వీరిలో రామవరపు రాందేవ్ గల్లంతైన యువకుడు జగదీష్‌లు వరుసకు బావా మరదళ్లు అవగా మిగిలిన నలుగురు వీరి స్నేహితులు. గల్లంతైన యువకుడు ఎలమంచిలిలో మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. ఇదిలావుండగా మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో వీరంతా కలసి బోర్‌బే వద్దకు చేరుకున్నారు. తదుపరి వీరిలో గల్లంతైన యువకుడు జగదీష్,తోపాటు నరేంద్ర, భానులు కెనాల్‌లోకి స్నానానికి దిగారు. కాగా కెనాల్ ప్రవాహం ఉధృతి అవుతుండడంతో జగదీష్ మినహా మిగిలిన ఇరువురు ఒడ్డుకు చేరుకున్నారు. అదే సమయంలో జగదీష్ కూడా ఒడ్డుకు చేరే ప్రయత్నం చేస్తుండగానే ప్రవాహంలో కొట్టుకపోయాడు. సాయంత్రం ఆరు గంటల వరకు కెనాల్‌లో గల్లంతైన జగదీష్ ఆచూకీ కోసం గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. జరిగిన ఘటనపై గల్లంతైన జగదీష్ బంధువు రాందేవ్ మోతుగూడెం పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేశాడు. కాగా తమతో వచ్చిన వ్యక్తి కెనాల్‌లో గల్లంతవడంతో వారంతా విలపిస్తున్నారు. కాగా వీరంతా డ్రైవింగ్, మెకానిక్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

వసతి లేని గృహం!

... 5వ పేజీ తరువాయి

విద్యార్థులు అర్ధరాత్రి దాటుతున్నా రోడ్లపై తిరుగుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

స్థానిక లింగాలతోటకాలనీ 1వ లైనులో ఉన్న బీసీ కళాశాల బాలుర వసతి గృహం 2019లో నూతన భవనంలో ప్రారంభమైంది. అన్ని ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ వసతి గృహంలో ప్రస్తుతం 102 మంది విద్యార్థులు ఉంటూ ఇంటర్, ఆపై తరగతులు చదువుతున్నారు. వసతి గృహంలో గత కొంతకాలంగా సరైన నిర్వహణ కొరవడింది. దీంతో ఉన్న 10 మరుగుదొడ్లలో ఏడు మరమ్మతులకు గురికాగా, మూడు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. 10 స్నానాల గదులకు సగం మాత్రమే వినియోగంలో ఉండగా, అవికూడా శుభ్రం లేక అధ్వానంగా ఉన్నాయి. ఒక స్నానాల గదిలో ట్యాపుతో పాటు బయట మెయిన్ పైపు కుళాయికి ట్యాప్ లేక ట్యాంక్‌లోని నీరు వృథాగా పోతోంది. అలాగే వసతి గృహం ఆవరణలో ఉన్న చేతిపంపు పాడవడంతో కరెంట్ లేని సమయంలో రన్నింగ్ వాటర్ లేక కరెంట్ వచ్చేంత వరకు విద్యార్థులు స్నానాలు చేయకుండానే ఉండిపోవాల్సి వస్తోంది. ఇక వసతి గృహంలో విద్యార్థుల గదులు, వంటగది ఒక మోస్తరుగా బాగానే కనిపిస్తున్నప్పటికీ వసతి గృహం ఆవరణ రోజుల తరబడి శుభ్రం చేయని కారణంగా పిచ్చి మొక్కలతో నిండిపోయింది. దీంతో పాములు సంచరిస్తుండడంతో రాత్రిపూట బాత్‌రూమ్‌లోకి వెళ్లేందుకు విద్యార్థులు భయపడుతున్నారు. ఇక ఈ వసతి గృహానికి ఎలమంచిలి బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తుండడం వలన పర్యవేక్షణ కొరవడింది. రాత్రి సమయంలో వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థుల స్టడీ అవర్స్ అంతంతమాత్రంగా కొనసాగుతుండగా, కొంతమంది విద్యార్థులు అర్ధరాత్రి దాటే వరకు వసతి గృహం బయట రోడ్లపై తిరుగుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక లింగాలతోట కాలనీలోని బీసీ కళాశాల బాలుర వసతి గృహానికి రెగ్యులర్ వార్డెన్‌ను నియమించడంతోపాటు వసతి గృహంలో సౌకర్యాలు మెరుగుపరచాలని, వసతి గృహంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి వసతి గృహానికి రక్షణ కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. దీనిపై వసతి గృహం ఇన్‌చార్జి వార్డెన్ అప్పలనాయుడిను వివరణ కోరగా వసతి గృహంలో అన్ని శుభ్రం చేయించడంతోపాటు రాత్రిపూట విద్యార్థులు బయటకు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్రైం... crime news

ఉరివేసుకుని బాలిక ఆత్మహత్య

కొత్తూరు, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ ఆసుపత్రి సమీపం రామునాయుడు కాలనీలో గల ఒక అద్దె ఇంట్లో బాలిక ఫ్యాను ఉక్కుకు ఉరివేసుకని మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి ఉమెన్ ట్రైనీ ఎస్ఐ గౌరీ తెలిపిన వివరాలివి. బుచ్చెయ్యపేట మండలం మల్లాం గ్రామానికి చెందిన పదిహేడేళ్ల బాలిక నర్సింగ్ చదువుతోంది. శిక్షణ నిమిత్తం ఎన్టీఆర్ ఆసుపత్రిలో ప్రాక్టికల్స్ చేస్తోంది. ఆ ఆసుపత్రి సమీపంలో ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. బుధవారం సాయంత్రం తన కుమార్తె ఉరివేసుకుని మృతి చెందిందని తెలుసుకున్న తండ్రి అనకాపల్లి వచ్చి చూసి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ట్రైనీ ఎస్ఐ చెప్పారు. అయితే బాలిక మృతికి కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి



అప్పలనాయుడు (ఫైల్)

రోలుగుంట, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎంకేపట్నం పంచాయతీ శివారు పెదపేటలో విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి బుధవారం మృతి చెందాడు. ఇందుకు సంబంధించి ఎస్ఐ రామకృష్ణారావు తెలిపిన వివరాలివి. ఏటిగైరంపేటకు చెందిన పోతల అప్పలనాయుడు (51) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. ఇదే గ్రామానికి చెందిన సారిపల్లి నూకరాజు పెదపేటలో ఉన్న బోయా సుంకన్న వ్యవసాయ భూమిలో పని నిమిత్తం అతనిని తీసుకువెళ్లాడు. వ్యవసాయ భూమిలో ఉన్న పామాయిల్ తోట మొక్కలను నరకడానికి పనికి వెళ్లాడు. పామాయిల్ మొక్కలు నరుకుతుండగా కత్తి ఆ పైన ఉన్న 11కేవీ లైనుకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు. కాగా మృతుడు అప్పలనాయుడుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతి



అప్పలస్వామి (ఫైల్)

హుకుంపేట, నవంబరు 19 : మండలంలోని టిటింగ్‌వలస సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత చొంపి అప్పలస్వామి (50) మృతి చెందారు. హుకుంపేటలో ఉంటున్న ఇతను వ్యక్తిగత పనుల నిమిత్తం మంగళవారం అరకులోయకు తన బైక్‌పై వెళ్లారు. అక్కడ పనులు పూర్తి చేసుకుని రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో టిటింగ్‌వలస సమీపంలో జాతీయ రహదారిపై రాంగ్ పార్కింగ్‌లో ఆగి ఉన్న లారీని బైక్‌తో బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే, అప్పలస్వామి కుటుంబాన్ని బుధవారం రాత్రి జీసీసీ చైర్మన్ కిడారి కిడారి శ్రావణ్‌కుమార్ పరామర్శించారు. అప్పలస్వామి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబాన్ని పార్టీపరంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం, టీడీపీ నాయకులు సాగర సుబ్బారావు, పాండురంగస్వామి, త్రినాథ్, మురళీ, భాస్కరరావు, మత్స్యరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహాపై విచారణ

» బ్యాంకు లావాదేవీలు పరిశీలించిన డీఆర్‌డీఏ పీడీ శచీదేవి



డ్వాక్రా మహిళలను విచారిస్తున్న పీడీ శచీదేవి

మాడుగుల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : డ్వాక్రా మహిళల సొమ్ము కాజేసిన వీవోఏలపై పోలీస్ కేసు నమోదు చేయాలని డీఆర్‌డీఏ పీడీ శచీదేవి మాడుగుల ఏపీఎంను ఆదేశించారు. 'డ్వాక్రాల సొమ్ము స్వాహా, వీవోఏల దెబ్బకు లబోదిబోమంటున్న డ్వాక్రా మహిళలు' శీర్షికలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనాలపై వెను వెంటనే స్పందించారు. ఈ మేరకు ఆమె బుధవారం మాడుగుల యూనియన్ బ్యాంక్‌లో అవురువాడ వీరనారాయణం, తుమ్మవానిపాలెం గ్రామాల్లో ఉన్న గ్రామైక్య సంఘాల రుణ లావాదేవీలను పరిశీలించారు. బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడారు. అవురివాడ వీరనారాయణం, తుమ్మవానిపాలెంలలోని డ్వాక్రా సభ్యులను గ్రామ పెద్దలు సమక్షంలో ఏ విధంగా నష్టపోయారో విచారించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతినెలా గ్రామైక్య సంఘాలకు సమావేశాలు నిర్వహించే బాధ్యత వీవోఏలదే అయిప్పటికీ గ్రూపు సభ్యులు సమావేశాలకు హాజరవుతున్నారా, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తున్నారా లేదా అన్నది సీసీలు పర్యవేక్షించలేదని స్పష్టం చేశారు. సంఘ సభ్యులకు అవగాహన లేకపోవడం వల్లే తెలివిగా మోసగించినట్టు పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. 'మన డబ్బులు- మన లెక్కలు' యాప్ ద్వారా చెల్లించుకునే విధానం వస్తుందని ఆమె స్పష్టం చేశారు. సొమ్ము స్వాహా అంశంపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

శత శాతం ఫలితాలకు పదింతల కృషి

.... 5వ పేజీ తరువాయి

చదివించిన పాఠ్యాంశంపై సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పరీక్ష పెడతారు. జనవరి 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవుల్లో కూడా తల్లిదండ్రులు ఇంటి వద్ద చదివించాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు ప్రీ ఫైనల్ పరీక్ష, మార్చి 2 నుంచి 12 వరకు గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తారు. తరువాత పదవ తరగతి ఫైనల్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తారు. శత శాతం హాజరు ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాల్సి ఉంది. విద్యార్థులకు సిలబస్‌పై ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాల్సి ఉంది. ముఖ్యంగా సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రతి రోజూ రెండు ప్రశ్నలు ఇచ్చి చదవించి రాయిస్తారు.

ఉత్తీర్ణతలో తొలి స్థానం సాధించడానికి...

2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతలో రాష్ట్రంలో జిల్లా ఐదో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జిల్లా మొదటి స్థానం సాధించాలని కలెక్టర్ విజయకృష్ణన్ విద్యాశాఖాధికారులకు దిశా నిర్దేశం చేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో జిల్లా ఉత్తీర్ణత శాతం 88.44 ఉంది. వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడానికి జిల్లా విద్యాశాఖ కృషి చేస్తున్నది.

హస్తకళా ఖండానికి జాతీయ పురస్కారం

.... 5వ పేజీ తరువాయి

కళాకారుడు జాతీయ పురస్కారం అందుకోనున్నారు. అంకుడు కర్రతో సహజసిద్ధ రంగుల మేళవింపుతో కళారూపాలు రూపొందించడం ఇక్కడి కళాకారుల ప్రత్యేకత. గతంలో గ్రామానికి చెందిన శ్రీశైలపు చిన్నయాచారి తయారు చేసిన అద్భుత కళాఖండానికి జాతీయ స్థాయి పురస్కారం అందింది. అదే గ్రామానికి చెందిన మరో కళాకారుడు సీవీ రాజు కూడా రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఇప్పుడు అదే గ్రామానికి గొర్సా సంతోశ్ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోనున్నారు

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	107.00
లైవ్ ధర	127.00
విత్ స్కిన్	224.00
స్కిన్ లెస్	234.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	625
విజయనగరం	629
శ్రీకాకుళం	629